4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




ఆపరేషన్ సింధూర్‌తో స్టాక్ మార్కెట్‌పై ప్రభావం పడుతుందా..?


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 08 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 96/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు
# మోదీ పోరాటం ఆగదు

- పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయం
- పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసింది
- రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయి
- మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటాం
- "పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు
- మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది
- ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి
- పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి
- భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**హైదరాబాద్:** పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. "పహల్గాంలో హిందువులా? కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి.భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలి" అని పవన్ అన్నారు.

## రైతులకు కేంద్రం
# శుభవార్త..
## వచ్చే నెలలోనే పీఎం కిసాన్ సొమ్ము జమ

2

భారతదేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీమ్‌ను అమలు చేస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా కింద రూ.6 వేలను జమ చేస్తుంది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ 20 వాయిదాపై కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. వచ్చే నెలలో పీఎం కిసాన్ 20 విడతను జమ చేస్తామని స్పష్టం చేసింది.

## ఆపరేషన్ సిందూర్..

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో గురువారం కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష భేటీని నిర్వహించనుంది.

# రాష్ట్రపతితో ప్రధాని మోదీ భేటీ

రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాలకైనా తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీకి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు

## పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది

- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది
- మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది
- మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు
- పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే
- ఎలాంటి నిర్ణయాలకైనా తమ మద్దతు ఉంటుంది
- పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది
- ఇప్పటివరకు 80 మంది ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి
- క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. **రేపు అఖిలపక్ష భేటీ..** మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కేంద్ర కాంగ్రెస్ నేతలు ఈ భేటీలో చర్చించనున్నారు. **అమిత్‌షా అత్యున్నతస్థాయి సమీక్ష..** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, వార్తలొస్తున్నాయి. బవహల్పూర్ (జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది.




## ఇలాంటి సమయంలో
## రాజకీయాలకు
# తావులేదు

- 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలి
- అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నాం..
- ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలి
- మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశాలు
- 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ..2లో..


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం
అన్నవరం, కాకినాడ జిల్లా
వార్షిక దివ్యకళ్యాణ మహోత్సవములు
ది.07.05.2025 వైశాఖ శుద్ధ దశమి బుధవారం నుండి ది.13.05.2025 బహుళ పాడ్యమి మంగళవారం వరకు






రథోత్సవము
ది.11.05.2025 ఆదివారం సా.04:00 గం.ల నుండి
కొండ దిగువ గ్రామోత్సవము.
దివ్య కళ్యాణము
ది.08.05.2025 గురువారం
రాత్రి గం.09:30 ని.ల నుండి
శ్రీ పుష్పయాగ మహోత్సవము
ది.13.05.2025 మంగళవారం రాత్రి 7:30 గం.లకు
కొండపై నిత్యకళ్యాణ మండపం నందు
శ్రీ స్వామివారి కళ్యాణం పరోక్షంగా రూ.1,500/- తో చేయించుకొనుటకు Website: aptemples.ap.gov.in లింక్ ద్వారా చెల్లించిన చో లైవ్ టెలీ కాస్ట్ Youtube చానల్ ద్వారా ప్రసారం చేయబడును. భక్తులకు పోస్టల్ ద్వారా కండువా, జాకెట్టు, ప్రసాదం మరియు తలంబ్రాలు పంపబడును. For More Information Contact : 08868 238163, +91 9491249990
శ్రీ రాజా.ఐ.వి.రోహిత్
శ్రీ అనంతలక్ష్మీ సమేత సత్యదేవుని కళ్యాణం వీక్షించి పునీతులు కండి...
వీర్ల సుబ్బారావు

సూర్య



# ఆపరేషన్ సిందూర్‌పై ప్రముఖుల ప్రశంసలు..

**ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు పలువురు రాజకీ, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జై హింద్.. జై భారత్.. భారత్ మాతా కీ జై అంటూ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్ట్‌లు పెడుతున్నారు.**

**అమరావతి:** ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైనికులు మెరుపు దాడి చేసి.. 9 స్థావరాలను ధ్వంసం చేశారు. దీనిపై రాజకీయ రంగ ప్రముఖులే కాకుండా సినీ రంగ ప్రముఖులు కూడా దీనిపై స్పందిస్తూ హర్షం వ్యక్తంచేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా భారత్ మాతా కీ జై అంటూ ట్వీట్లు పెడుతున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత్ సైన్యంను ఉద్దేశిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు.

**దశాబ్దాలుగా సహనం.. సహనం..** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. 'మీ వెన్నంటే మేము' అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

**పహల్గామ్ దాడిలో మరో కుట్ర..హర్షణీయం షర్మిలా రెడ్డి..**
పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం హర్షణీయమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఇది దేశానికి గర్వకారణమని పేర్కొంటూ.. భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. 'జై హింద్.. జై భారత్' అంటూ షర్మిలా రెడ్డి ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు.

**పోరాటం ఇప్పుడే ప్రారంభమైంది.. రజనీకాంత్**
పాకిస్తాన్‌పై పోరాటం ఇప్పుడే ప్రారంభమైందని లక్ష్యం పూర్తయ్యేవరకూ ఆగదని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొన్నారు. దేశం మొత్తం మీతోనే ఉందని.. జైహింద్ అంటూ రజనీకాంత్ ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. అలాగే జై హింద్ కీ సేనా.. భారత్ మాతాకీ జై.. అంటూ రితేశ్ దేశ్‌ముఖ్ ట్వీట్ చేశారు. కాగా న్యాయం జరిగిందని, భారత్ మాతా కీ జై అంటూ సినీ నటి ఖుష్బూ ట్వీట్ చేశారు.

## ఇలాంటి సమయంలో...
# రాజకీయాలకు తావులేదు

**(మొదటిపేజి తరువాయి)** ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

## వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే
# మిసైల్.. మోదీ

### వీడియో షేర్ చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి:** పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. "మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ" అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు.






ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ "భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేం దుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదు" అని పేర్కొన్నారు.

# రైతులకు కేంద్రం శుభవార్త..

### వచ్చే నెలలోనే పీఎం కిసాన్ సొమ్ము జమ

**భారతదేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీమ్‌ను అమలు చేస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా కింద రూ.6 వేలను జమ చేస్తుంది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ 20 వాయిదాపై కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. వచ్చే నెలలో పీఎం కిసాన్ 20 విడతను జమ చేస్తామని స్పష్టం చేసింది.**


వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తుంది. అలాంటి పథకం ప్రధానమంత్రి కిసాన్



సమ్మాన్ నిధి. దీని కింద కేంద్రం మూడు విడతలుగా డీబీటీ ద్వారా అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ. 6,000 అందిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు నెలల విరామంతో 19 వాయిదాలను విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో 19వ విడతను విడుదల చేశారు. దీంతో 2.4 కోట్ల మంది మహిళా రైతులు సహా 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. 18వ విడత అక్టోబర్ 2024లో విడుదలైంది మరియు 17వ విడత జూన్ 2024లో చెల్లించారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ. 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 చొప్పున అందిస్తారు. ఈ డబ్బును ప్రతి సంవత్సరం మూడు విడతలుగా అందిస్తారు. ఏప్రిల్–జూలై, ఆగస్టు–నవంబర్, డిసెంబర్–మార్చి నెలల్లో ఈ నిధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ పథకాన్ని 2019 తాత్కాలిక బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. పీఎం కిసాన్ చివరి 19వ విడత ఫిబ్రవరిలో విడుదల చేసినందున తదుపరి విడత (20వ విడత) పీఎం కిసాన్ పథకం జూన్ 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి మోదీ దీనిని విడుదల చేస్తారు. అయితే కచ్చితమైన తేదీ, స్థలం ఇంకా ప్రకటించలేదు. కాబట్టి రైతులు అర్హతను తనిఖీ చేయడం, కేవైసీ పూర్తి చేయడం, లబ్ధిదారుల స్థితిని తనిఖీ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రేషన్ కార్డుదారులకు తెలంగాణ...
# ప్రభుత్వం గుడ్ న్యూస్

పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్ల చేరికకు సంబంధించిన దరఖాస్తుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న




దరఖాస్తుల్లో దాదాపు 20 శాతం మేర పరిష్కరించింది. అయితే మిగతా దరఖాస్తులను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్%-%మల్కాజిరిగి జిల్లాల్లోనే పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. కేవలం గ్రేటర్ పరిధిలోని మూడు లక్షలపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే గత ప్రభుత్వం నాటి నుంచే రేషన్‌కార్డులలో కొందరి సభ్యుల పేర్లు తొలగింపు కొనసాగుతున్నప్పటికి.. కొత్త సభ్యుల చేరిక ప్రక్రియ మాత్రం అందుబాటులో లేకుండాపోయింది. దీంతో పాటు ఉమ్మడి కుటుంబాలు రెండుగా విడిపోవడం, వివహారాలు జరగడంతో కుటుంబాల్లోకి కొత్త సభ్యులు చేరడం వంటి వాటితో ఈ సంఖ్య మరింత పెరిగిపోయింది.

## 54 ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా
# మాక్‌డ్రిల్స్..

### యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన..

**దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరిగాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో దేశంలో మొత్తం 244 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. 54 ఏళ్ల తర్వాత భారత్ తొలిసారి యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ చేపట్టింది. హైదరాబాద్‌లో 4 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ DRDA, మౌలాలి NFCలో మాక్ డ్రిల్స్ కొనసాగాయి.**

దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరిగాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో దేశంలో మొత్తం 244 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. 54 ఏళ్ల తర్వాత భారత్ తొలిసారి యుద్ధ



సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ చేపట్టింది. హైదరాబాద్‌లో 4 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ DRDA, మౌలాలి NFCలో మాక్ డ్రిల్స్ కొనసాగాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అధికారులు.. పోలీసులు, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, వైద్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఇక విశాఖలో రెండు చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరిగింది. నేవీ, కోస్ట్ గార్డ్, ఆర్మీ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎయిర్ రెయిడ్ సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడం.. ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు, లైట్లు, స్టవ్‌లు ఆపేసి, చెవులు గట్టిగా మూసుకుని సురక్షిత స్థానాల్లో తల దాచుకోవడంలాంటి వాటిపై అవగాహన కల్పించారు అధికారులు. ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్‌లో సైరన్ అత్యంత కీలకమైంది. దీనిద్వారా గగనతల దాడుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు, కంట్రోల్ రూమ్‌లు, షాడో కంట్రోల్ రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు ఉపయోగిస్తారు. 1971లో భారత్–పాక్.. అంతకుముందు 1962లో భారత్ –చైనా మధ్య యుద్ధ సమయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మళ్లీ 54ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరుగుతున్నాయి. మాక్‌డ్రిల్‌తో ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని సూచించారు పోలీసులు. స్కైలాబ్ సమయంలో లేనిపోని అపోహలతో ప్రజలు భయపడ్డారని గుర్తు చేస్తున్నారు. కేవలం అవగాహన కోసమే మాక్ డ్రిల్స్ జరుగుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

## తెలంగాణ-ఛత్తీస్ ఘడ్ బార్డర్‌లో
# భారీ ఎన్‌కౌంటర్..

### 22 మంది మావోయిస్టులు మృతి

**కర్రెగుట్ట లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది..గత 16 రోజులుగా ఆపరేషన్ కర్రెగుట్ట కొనసాగుతోంది.. భద్రతా బలగాలు ఆపరేషన్ లో పురోగతి సాధించాయి..ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది..ఎన్ కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు..ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.**




కర్రెగుట్ట ల్లో ఆపరేషన్ ను సీఆర్పీఎఫ్ ఐజి రాజేష్ అగర్వాల్ , బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ,ఛత్తీస్ ఘడ్ ఏడిజి వివేకంద సిన్హా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు..ఈ 15 రోజుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి ..కొన్ని బంకర్లు స్వాధీనం చేసుకోవడం మినహా..పెద్దగా పురోగతి లేదు.. నలువైపుల నుంచి గుట్టలను దాదాపు 24 వేలమంది బలగాలు చుట్టుముట్టాయి. వేసవి కావడంతో..విపరీతమైన వేడి, ఉక్కపోత తో దండకారణ్యంలో మనుషులు వెళ్ళడానికి అవకాశం లేని చిమ్మ చీకట్లు. పదుల సంఖ్యలో జవాన్లు అస్వస్థతకు గురవుతున్నారు.. అయినా పట్టువదలకుండా..మూడు కొండలు స్వాధీనం చేసుకున్నాయి. దాదాపు 250 ఐ ఈడి బాంబులు గుర్తించి నిర్వీర్యం చేశాయి భద్రతా బలగాలు. 15 మందుపాతరలు పేలాయి..ఇప్పటి వరకు ఐదుగురు జవాన్లు గాయాలు అయ్యాయి..మొన్నటి నుంచి వర్షాలు కురిసిన నేపథ్యంలో అడవులు చిగురించాయి..లోపల కొండలు నుంచి జలపాతాలు ప్రవహిస్తున్నాయి..మనిషి కాలు పెట్టలేని విధంగా ఊబులు ఉన్నట్లు తెలుస్తోంది..సాయత్రం 3 కాగానే చిమ్మ చీకట్లు ఉంటున్నాయి..అంతేకాకుండా విష సర్పాలు, పురుగులు సంచరిస్తున్నాయి..ఇవన్నీ ఆపరేషన్ కు ప్రతికూలంగా మారాయి..ఒకవిధంగా జవాన్లకు ఆపరేషన్ కత్తిమీద సాములా మారింది..ఎప్పటి కప్పుడు ఉన్నత అధికారుల డైరెక్షన్ లో డిఫెన్స్ హెలికాప్టర్లు, డ్రోన్స్, శాటిలైట్ మ్యాప్స్ ద్వారా మావోయిస్టులు సొరంగాలు ,స్థావరాలు గుర్తిస్తూ ముందుకు వెళుతున్నాయి.. కొండల్లో రెండు బేస్ క్యాంపు లు ఏర్పాటు చేసుకుని ఆయుధాలు, భద్రతా బలగాలకు కావలసిన వస్తువులు, నిత్యావసర వస్తువులు హెలికాప్టర్ల ద్వారా సమకూర్చుకున్నారు..మావోయిస్టులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నా చర్చల ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మరింత దూకుడుగా ఆపరేషన్ కొనసాగించే అవకాశం ఉంది.

# ఆపరేషన్ సింధూర్‌తో స్టాక్ మార్కెట్‌పై ప్రభావం పడుతుందా..?

### నిపుణులు అంచనాలు తెలిస్తే షాక్

**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతదేశం పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసింది. ప్రతిసారీ దాడి జరగలేదని చెప్పే పాకిస్థాన్ కూడా దాడి జరిగిందని ఒప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపుతాయా? అనే విషయం సగటు పెట్టుబడిదారుడు అనుమానిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సింధూర్ వల్ల స్టాక్ మార్కెట్‌పై ఏర్పడే ప్రభావం గురించి కీలక విషయాలను తెలుసుకుందాం.**

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో భారతదేశం దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రారంభ ట్రేడింగ్‌లో బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ సాపేక్షంగా ప్రశాంతంగా ఉన్నాయి. పాకిస్థాన్ మిలటరీ క్యాంపులను గానీ, పౌరులను కానీ లక్ష్యంగా దాడులు జరగకపోవడం కేవలం ఉగ్రవాద శిబిరాలపైనే దాడులు జరగడం వల్ల మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపదని నిపుణులు చెబుతున్నారు. కచ్చితంగా భారతదేశంలో ప్రతీకారం తీర్చుకుంటుందని ఎప్పటి నుంచో ఊహిస్తున్న విషయమే. అందువల్ల మార్కెట్‌లో ఈ ప్రభావం పెద్దగా పడలేదు. బుధవారం మార్కెట్ ప్రారంభంలో బీఎస్ఈ సెన్సెక్స్ 0.2% లేదా 155.7 పాయింట్లు క్షీణించి 80,641 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 0.3 శాతం లేదా 81.55



పాయింట్లు పడిపోయి 24,379 వద్ద ముగిసింది. నిఫ్టీలో అగ్రస్థానంలో ఉన్న వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్, ట్రెంట్, ఎటర్నల్ ఉన్నాయి. అయితే భారతదేశ విస్తృత మార్కెట్లు బాగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 2 శాతం తగ్గాయి. అలాగే నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 2.2% పడిపోయాయి. బీఎస్ఈలో ట్రేడవుతున్న 4,072 స్టాక్‌లలో 3,209 క్షీణించగా, 742 మాత్రమే పురోగమించాయి. ఇది విస్తృత బలహీనతను సూచిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఇటీవల పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో గత రెండు వారాలుగా మార్కెట్ పెద్దగా పుంజుకోలేదని నిపుణులు వివరిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా నిఫ్టీ 200%-%400 పాయింట్లు సరిదిద్దుకోగలిగినప్పటికీ పరిస్థితి పూర్తి స్థాయి సంఘర్షణగా దిగజారితే తప్ప లోతైన క్షీణత అసంభవమని చెబుతున్నారు. ఈ రోజే ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన ఫలితం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు చాలా జాగ్రత్తగా ఉన్నారు. భారతదేశం ప్రతీకార చర్యల వల్ల మార్కెట్ ప్రభావితం అయ్యే అవకాశం లేదని ఎందుకంటే మార్కెట్‌కు ముందే తెలుసని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్థాన్ తీసుకునే చర్యలు.. భారత్ ప్రతి స్పందన వంటి విషయాలపై మార్కెట్ ఆధారపడి ఉందని, వెంటనే కలిగే నష్టం ఏదీ లేదని పేర్కొంటున్నారు . ఫెడరల్ రిజర్వ్ రేట్లు కూడా స్థిరంగా ఉంచుతుందనే అంచనాల నేపథ్యంలో స్వల్పకాలికంగా మార్కెట్ దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

### కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాది గడిచిన

# చేసిందేమీ లేదు

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) మే 07 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతున్న ప్రజలకు చేసిందేమీ లేదని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు మండల కేంద్రంలో ప్రభుత్వ అతిథి గృహంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అధికారంలో వచ్చినప్పుడుల్లా విద్యుత్ ఛార్జ్ లు పెంచుతూనే ఉన్నారనీ, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. గెలిచి ఏడాది గడుస్తున్నా కూటమి ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా విడుదల చేయలేదని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు తొందరలో బుద్ధి చెపుతారనీ, విద్యుత్ ఛార్జీ లు తగించకపోతే ధర్నాలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో ధణాపురం నుండి హొళగుంద ప్రధాన రోడ్కు మరమ్మతులు చేపట్టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కన్వీనర్ కురువ మల్లికార్జున, జడ్పీటీసీ, ఎంపీపీ, కో కన్వీనర్, వైస్ ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధం సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆమనిగుంటలో 104 సేవలు

**చౌడేపల్లి మే 07 సూర్య న్యూస్ :** మండలం లోని ఆమినిగుంట గ్రామ పంచాయతీలోవైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం లో పాల్గొని గర్భవతులను బాలింతలను పరీక్షించి సూచనలు చేశారు. రక్తహీనత నివారణకు పౌష్టకాహారం తీసుకోమన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయించారు. బి పి మరియు చక్కెర వ్యాధి గ్రస్థులను పరీక్షించి మందులు పంపిణీ చేసారు. క్రమం తప్పక పరీక్షించు కొని మందులు వాడాలని తెలిపారు. కొత్త కోడళ్ళు ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులలో చిరునామా మార్చుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో సూపర్ వైజర్ బహువుద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు సుధాకర్, రమణ, ఏ.యన్.యం.గీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### అల్లూరి త్యాగం తెలుగు జాతికే...

# గొప్ప గౌరవం

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**

**విజయవాడ మే 07 సూర్య న్యూస్** గిరిజన హక్కుల కోసం పోరాడి, వారిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం తెలుగు జాతికే గొప్ప గౌరవమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుడమేరు వంతెన వద్దనున్న ఆ మహ నీయుని విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు కీర్తించారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి జరిపిన పోరాటం ఓ ప్రత్యేక అధ్యాయమని కితాబిచ్చారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే ప్రాణాలను అర్పించిన మహెూజ్వల శక్తి అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను త్యాగం చేసిన ఆ మహనీయుని నుంచి యువత స్ఫూర్తి పొందాలన్నారు. ఆ మన్యం వీరుని ఆశయాలే ఆదర్శంగా గిరిజన సంక్షేమానికి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని మల్లాది విష్ణు తెలిపారు. అల్లూరి పేరిట నూతన జిల్లా ఏర్పాటు ఓ చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు. లంబసింగిలో అల్లూరి మ్యూజియం ఏర్పాటుకు 22 ఎకరాలను గత ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు. అల్లూరి స్ఫూర్తితో వివక్షలకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని.. అదే మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళీ కృష్ణంరాజు, పట్టాభి రామరాజు, చల్లా సుధాకర్, శ్యామ్, కృష్ణయ్య, దుర్గారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# వాన గాలికి పంట నష్టం

**ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న బాధితులు**

**రైల్వే కోడూరు మే 07 సూర్య న్యూస్:** కొర్లకుంట రెవెన్యూ పొలం 306,307,309 పాపన్న గారి వెంకటరెడ్డి తండ్రి తిరుమలరెడ్డి నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వాన గాలికి అరటి ,మామిడి, ఆకు తోట, 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది పాపన్న గారి సుధాకర్ రెడ్డి ఆకుతోట నాలుగు ఎకరాలు అరటి తోట 8 ఎకరాలు మామిడి తోట చెట్లు కోమ్మలు విరిగిపోయి పంట నష్టం వాటిల్లింది కొర్లకుంట గ్రామానికి చెందిన అంకన్న గారి లక్ష్మీకర్ రెడ్డి మామిడి తోట 10 ఎకరాలు పంట నష్టం వాటిల్లింది దాదాపు కొర్లకుంట పంచాయతీలో 200 ఎకరాలు విస్తీర్ణం మామిడి తోట నష్టం వాటినట్టు విశ్వసనీయ సమాచారం ప్రభుత్వం స్పందించి రైతులకు పంట నష్టం కట్టించి ఆదుకోవాలని ప్రభుత్వంను బాధితులును కోరుతున్నారు దాదాపు లక్ష రూపాయలు అప్పులు చేసి ఎరువు సతవ మందులు వాడడం జరిగిందని అధిక దిగుబడులును సాధించి తీరా పంట దిగుబడి చేతికి అంది వచ్చాయి మామిడి ,అరటి, ఆకు తోటలు సాగు ద్వారా ఈ సంవత్సరం పంట ద్వారా అన్న చేసిన అప్పులు తీరిపోతాయని ఆశించామని ఇలాంటి పరిణామం చోటు చేసుకుంటుందని ఊహించలేదని ప్రకృతి వైపరీత్యం వడగండ్ల వాన గాలి వల్ల చెట్లు కూడా విరిగిపోయాయని బాధిత రైతులు మీడియా ముందు వాపోయారు.





### బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్ మతోన్మాద, కార్పొరేట్ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా

# అల్లూరి పోరాట స్ఫూర్తితో పోరాడాలి

**ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల పిలుపు**

**జగ్గంపేట మే 07సూర్య న్యూస్:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతిని పురస్కరించుకునిఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (%ాూా=జూ%), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (%ాూ×ఖీఖ%) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో హైవే ని ఆనుకుని ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మరియు అల్లూరి సోదరుడు కుమార్తె సత్సమట్ల సత్యవతి,మనవడు శ్రీరామ వెంకట క్రిష్ణంరాజు, ఏపీ ఆర్ సి ఎస్ ,ఏఐఎఫ్ టు యు ప్రజాసంఘాల శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద, కార్పొరేట్ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ ఈ దేశ ప్రజల ధన,మాన ప్రాణాలను దోచుకుంటున్న రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహానీయుడని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాష్టికాన్ని చూసి చలించి అతి చిన్న వయసులోనే తన కుటుంబాన్ని వదిలిపెట్టి అడవి అడవి బాట పట్టాడన్నారు. ఆదివాసులను కూడగట్టి, అనేక పోరాటాలు జరిపాడు అన్నారు. బ్రిటిష్ దాస్య సుంకాల నుండి ఈ దేశ ప్రజలను విముక్తి చేయడానికి అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించాడన్నారు. దేశంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని, ఈ 78 ఏళ్ల స్వా(హా)తంత్ర్య భారతంలో నేటికీ, వివక్షత, నిరుద్యోగం, దోపిడి వంటి అసమానతులు పోలేదని, అవి మరింత పెరిగాయి అన్నారు. తెల్లదొరల పోయి, నల్ల త్వరలు వచ్చారని, అధికార మార్పిడి జరిగింది తప్ప దోపిడీ విధానాల మారలేదు అన్నారు. ప్రభుత్వమే అల్లూరి వర్ధంతిని జరుపుతూనే అల్లూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికులను నిరుద్యోగులుగా మారుస్తున్నారన్నారు. అడవిలోని కనీస సంపదను కార్పొరేట్లకు అప్పగించడం లో భాగంగానే కగార్ దాడులు చేస్తూ, అమాయక ఆదివాసులను చంపేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు మేధావులు , ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా అల్లూరి స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆనాడు అల్లూరి విగ్రహంతో పాటు నిర్మించిన , పక్కనే ఉన్న ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తల్లిదండ్రులు కర్నాకుల వెంకటస్వామి (మున్సిబ్) , మంగయ్య మ్మ ల విగ్రహాలకు కర్నాకుల వీరాంజనేయులు, కర్నాకుల రామలింగేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల శ్రేణులు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పి డి ఎస్ యు (వి) రాష్ట్ర కార్యదర్శి కుడితి సతీష్ లు మాట్లాడుతూ గ్రామానికి కర్నాకుల వెంకటస్వామి ( మున్సిబ్) చేసిన సేవలను కొనియాడారు. ప్రజల పట్ల వారికున్న మక్కువ తోనే తమ కుమారులను ప్రజా నాయకులుగా, అభ్యుదయ వాదులుగా పెంచి, పెద్ద చేసి,యుక్త వయసులోనే సమాజానికి అందించారని" అమరులైన వెంకటస్వామి (మున్సిబ్), మంగయ్యమ్మ" దంపతులను కొనియాడారు. తల్లిదండ్రుల ఆసియా సాధన మేరకు కర్నాకుల వీరాంజనేయులు భూమి, భుక్తీ ,విముక్తి పోరాటాలలో, మరియు ప్రజా సమస్యల పరిష్కరించడంలో తనదైన శైలిలో అలుపెరగని పోరాటం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారన్నారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు కె రామలింగేశ్వరరావు,డి సురేష్ జాను,నాగమణి తదితరులు పాల్గొన్నారు.





### సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్...

# అవగాహన కార్యక్రమం

**చింతలపూడి మే 07 సూర్య న్యూస్ :** ప్రభుత్వ కళాశాలలో ఎన్సిసి విద్యార్థులచే భారత హెూంశాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను కళాశాల ఎన్సిసి అధికారిని లెఫ్టెనెంట్ జి. జీవన్ మౌనిక కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రస్తుత భారతదేశం యొక్క రక్షణ పరిస్థితుల గురించి వివరించి, యుద్ధ సమయాల్లో ఎన్సిసి విద్యార్థుల యొక్క బాధ్యతలను తెలియజేశారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఎన్సిసి విద్యార్థులు అందించిన సేవలు గూర్చి గుర్తు చేశారు. డిజిటల్ పద్ధతి ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ని ఉపయోగించి మాక్ డ్రిల్ ను మరియు బ్లాక్ అవుట్ చేసే విధానాన్ని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అనధికారకంగా సాంకేతిక మాధ్యమాలలో వచ్చే తప్పుడు వార్తలు వల్ల ప్రజలు భయాందోళనలు చెందకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా, సంసిద్ధంగా, ఐక్యతగా ఉండి సహకరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ ఔట్స్ మరియు మాక్ డ్రిల్ ను ఎన్సిసి విద్యార్థులచే కసరత్తు చేయించి తుది ఫలితంగా ఒక వీడియోను చిత్రీకరించారు. ఈ యొక్క వీడియోను భారత ప్రజానీకానికి చూపించడం ద్వారా వారందరికీ ఈ అంశాలపై అవగాహన కల్పించాలని దీనిని మనందరి బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు, కళాశాల బోటనీ అధ్యాపకులు వి.మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.




# ఇంకుడు గుంతతోనే నీటి సంరక్షణ

**-ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు**

**మణుగూరు మే 07 సూర్య న్యూస్:** వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.




# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

**అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి...ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు**

**మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి**

**సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**

**ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం...సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**

**మణుగూరు మే 07 సూర్య న్యూస్:** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన, ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే గాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు, ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజ మాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తు చేసింది. చట్టప్రకారం పలువు రిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని సూచించింది.



సూర్య



## ఉపాధి హామీ పథకం కూలీలకు...
# ప్రమాద బీమా 2లక్షలకు పెంపు

**పెదపూడి మే07 సూర్య న్యూస్:** మండల అభివృద్ధి అధికారి కొవ్వూరి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీఓఎన్ఆర్ఇజిఎస్ సత్యనారాయణ డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి



పాత్రికే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ ఎవరైనా అనుకోకుండా మరణిస్తే ఇప్పటి వరకు 50 వేల రూపాయలు నష్టపరిహారంగా ప్రభుత్వం వారు అందజేసేవారని ఇప్పుడు మన ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 47 ప్రకారం ఉపాధి హామీ పథకం పనిలో ఉండి మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని తెలియజేశారు అంతేకాకుండా బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి సురక్ష బీమా 20 రూపాయలు బ్యాంకులో చెల్లించినట్లయితే వారికి యాక్సిడెంట్ల భీమా రెండు లక్షల రూపాయలు అందజేస్తారని మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి స్కీములో సంవత్సరమునకు 460 రూపాయలు చెల్లిస్తే ప్రమాదమేమ మరియు సహజ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం వారు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని చెబుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ బీమాలు చేయించుకుని వారి కుటుంబ సభ్యులకు తదుపరి కాలంలో భద్రత చేకూర్చాలని వారు తెలియజేసినారు.

# త్వరలో సినిమా షూటింగ్ ప్రారంభం

**పినపాక మే0 7సూర్య న్యూస్ :** అభిరామ్ మూవీస్ & క్లబ్ బోర్డ్ ఫిలిం స్టూడియో ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి నూతన చిత్రం పినపాక నియోజకవర్గ




పరిసర ప్రాంతాల్లో ఓకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని చిత్ర యూనిట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చిత్రానికి నూతన దర్శకురాలు శివాని పరిచయం కాబోతున్నారని తెలిపారు. అదేవిధంగా విచిత్రంలో సినీ నటులు, నూతన నటీనటులు నాగ మహేష్, జీవా, చిట్టిబాబు, గీత సింగ్, సుమన్ శెట్టి, ఆనంద్ భారతి, అప్పారావు, గద్దం నవీన్ లు చాలా మంది ఆర్టిస్టులు ఈ సినిమాల్లో నటిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలోదర్శకురాలు శివాని (పింకీ), ప్రొడ్యూసర్స్ కుమార్ మిట్టపల్లి, శివశంకర్, (ఏ అర్) మ్యూజిక్ డైరెక్టర్ వుల్లి.రామారావు కెమెరామెన్,బీ ఎస్ కుమార్ లు పాల్గొన్నారు.

## బహుజన సంకల్ప సభ సభను
# విజయవంతం చేయండి

**బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇన్చార్జ్ చిందనూరు నాగరాజు**

**రాయదుర్గం మే 07 సూర్య న్యూస్** బహుజన లను రాజ్యాధికారం కోసం ఏర్పడిన బహుజన సమాజ్ పార్టీ నేతృత్వంలో రాయదుర్గం పట్టణంలో ఈనెల 8వ తేదీన




గురువారం నేషనల్ కన్వెన్షన్ హాల్ నందు బహుజన సంకల్ప సభ నిర్వహించినట్లు రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. ఈ సంకల్పసభకు ముఖ్య అతిథులు గా రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, మాజీ డిజిపి మరియు రాష్ట్ర అధ్యక్షులు బందల గౌతం కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ పదంజ్యోతి. ఏం పేరు మలికల్లు హాజరు కానున్నట్లు వివరించారు. కావున జిల్లా, నియోజకవర్గపు నాయకులు, కార్యదర్శులు,నియోజకవర్గ కమిటీ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం ఏంటంటే బహుజన రాజ్యాధికారం కావాలని చెప్పేసి బహుజనలకు ఆ ముఖ్య ఉద్దేశం తోపాటు స్థానిక సమస్యలు కూడా చర్చించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు.

# ఏపీ ఆర్టీసీ స్టేజ్ ఉండాలని కోరుచున్నా...

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ ఎస్ వి ప్రసాద్**

**జగ్గంపేట మే 07సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ సాంబేరపు వరప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం నుండి విజయవాడ వరకు వెళ్తున్న ఏపీ ఆర్టీసీ



బస్సులు విజయవాడ నుండి విశాఖపట్నం వస్తున్న ఏపీ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న జగ్గంపేట ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర పడుతున్నాయి జగ్గంపేటలో గతంలో ఏపీ ఆర్టీసీ స్టేజ్ ఉండేది అది ఇప్పుడు ఎర్రవరం మార్చడం వల్ల జగ్గంపేట ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విశాఖపట్నం నుండి జగ్గంపేట రావడం కోసం విశాఖపట్నం నుండి విజయవాడ వెళ్లే బస్సులో ఎక్కే జగ్గంపేట ప్రజలు టికెట్ తియ్యగా జగ్గంపేటకు స్టేజ్ లేనందువలన జగ్గంపేటకు టికెట్ రాకపోగా కండక్టర్లు తెలిపిన విషయం మేరకు జగ్గంపేటలో స్టేజ్ లేనందువలన టికెట్ తీసుకుంటే ఎర్రవరం వరకు లేదా రాజమండ్రి వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ మేరకు సాంబేరపు వరప్రసాద్ మాట్లాడుతూ జగ్గంపేటలో అనేకమంది ప్రజలు అనేక పనులకు అనేక అవసరాలకు తరచూ విజయవాడ వైపు విశాఖపట్నం వైపు వెళ్తున్నారు వారు జగ్గంపేటలో స్టేజ్ లేనందువలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారక తిరుమల రావు ఈ విషయం మీద అవగాహన చేసి జగ్గంపేటలో స్టేజ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నామని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ సాంబేరపు వరప్రసాద్ తెలిపారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

**అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ**

**కాకినాడ బ్యూరో మే 07సూర్య న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ జి. బిందు మాధవ్ మరియు జిల్లా పోలీస్ అధికారులు కీ.శే. శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి



సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు వారి చిత్రపటాన్ని పుష్పాలంకరణ చేసి నివాళులర్పించి భారత స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సాయుధ పోరాట సేవల స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పరిపాలన ఎం.జె.వి. భాస్కరరావు, అదనపు ఎస్పీ ఎ ఆర్ శ్రీనివాసరావు, డీఎస్పీ ఎ ఆర్ శ్రీహరి రావు,జిల్లా కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలి

## హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ చేయండి...టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలి

### హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు మే 07 సూర్య న్యూస్ :** జిల్లాలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతు పనులు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులు, ఈ ఏడాది పదోతరగతి ఫలితాలు, అడ్మిషన్లపై జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 64 హాస్టళ్లలో శ్లాబు, గోడల మరమ్మతులు, ఎలక్ట్రికల్, నీటిసరఫరా, కిటికీలు, తలుపుల మరమ్మతులు మొదలైన అత్యవసర పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.9.32 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు 34, ఆర్అండ్‌బి శాఖకు 30 హాస్టళ్లను కేటాయించి త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. వేసవి సెలవుల అనంతరం విద్యార్థులందరూ హాస్టళ్లకు తిరిగివచ్చేలోగా ఈ పనులన్నీ పూర్తికావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని వసతులు కలిగి వున్న హాస్టళ్లలో నూటికి నూరుశాతం విద్యార్థులు చేరేలా ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు.

**హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ అయ్యేలా కృషి చేయండి : కలెక్టర్**

హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ అయ్యేలా ఎఎస్‌డబ్ల్యుఓలు, వార్డెన్లు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్‌తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యా





లను తల్లిదండ్రులకు వివరించి ఎక్కువ మంది విద్యార్థులు హాస్టళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. సరైన వసతులు లేక తక్కువ విద్యార్థులున్న హాస్టళ్లను సమీపంలో మెరుగైన వసతులు కలిగి వున్న హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. జిల్లాలో సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్లకు ప్రభుత్వం నిర్దేశించిన 5900 విద్యార్థుల సంఖ్యకు తక్కువ కాకుండా పూర్తిస్థాయిలో భర్తీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

**పదోతరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి : కలెక్టర్**

జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఈ ఏడాది సాధించిన పదోతరగతి ఫలితాలపై కలెక్టర్ ఆనంద్ సమీక్షించారు. కొన్ని హాస్టళ్లలో తక్కువ ఉత్తీర్ణతశాతం సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాలు తగ్గడానికి గల కారణాలను తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు మొదల్కైన మొదటి నెల నుంచే విద్యార్థులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉంచాలని, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేయాలన్నారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులకు వారికి అర్థమయ్యేలా ముందు నుంచే మెరుగైన బోధన అందించడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని, హాస్టల్ పిల్లలను మన ఇంట్లో పిల్లలవలె భావించి వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఫెయిల్కైన విద్యార్థులందరూ టెన్త్ సప్లమెంటరీ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు. ట్యూషన్లు పెట్టి సబ్జెక్టులవారీగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు జి. రామకృష్ణ ప్రసాద్, సుబ్బరాజు, హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసిన
# శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

**చింతలపూడి మే 07 సూర్య న్యూస్ :** ఎన్నో ఏళ్ళు గా చింతలపూడి ప్రజల సెంట్రల్ లైటింగ్ కల కలగానే మిగిలిపోయింది, కానీ ఇప్పుడు ఆ కల శాసన సభ్యులు రోషన్





కుమార్ ఆధ్వర్యంలో సాకారం కాబోతుంది. చింతలపూడి నియోజక వర్గ శాసన సభ్యుల దృఢ సంకల్పం తో నూతన హంగులతో రూపుదిద్దుకోబోతున్న చింతలపూడి సెంట్రల్ లైటింగ్ పనులకు మన శాసన సభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ విషయం లో శాసన సభ్యులు చూపించిన చొరవ మరువలేనిది అని, అతి త్వరలో నూతన హంగులతో ప్రారంభం కానున్న సెంట్రల్ లైటింగ్ ఇప్పుడు సాకారం కాబోతున్నందుకు కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులకు చింతలపూడి ప్రజలందరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని ప్రజలయొక్క ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకి
# ఘనమైన నివాళులు

**చింతలపూడి మే 07 సూర్య న్యూస్** భారత స్వాతంత్ర్య పోరాటానికి తన దైర్యం, సాహసాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు ఆయన త్యాగాలతో కొత్త



శక్తి ని ఇచ్చిన మన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చింతలపూడి ఏరియా హాస్పిటల్ లో ఉన్నా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్, ఆయనతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపల్లెలో ప్రజలకు అందని
# ఆధార్ సేవలు

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి మే 07సూర్య న్యూస్ :** పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆధార్ సేవలు అందడం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి అని,అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంతకాలం నుండి ఆధార్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని ఆయన తెలిపారు. ఆధార్ లో మార్పులు, చేర్పుల కొరకు పులివెందుల, కడప ప్రాంతా లకు వెళ్తున్నారని అన్నారు. గతంలో రెండు ఆధార్ సెంటర్లు ఉండేవని తెలిపారు. ఒక సచివాలయంలో కెమెరాలు పనిచేయడం లేదు మరమ్మత్తులకు పంపామని అధికారులు చెబుతున్నారని



అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండుకళ్లతో సమానమని చెబుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అలస్యం వహిస్తే సహించేది లేదు అని చెప్తా ఉన్నా అధికారులు మాత్రం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఆధార్ లో అన్ని వివరాలు సక్రమంగా ఉంటేనే ప్రజల కు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఆరు నెలల క్రితం ఎంపీడీవో, వినతిపత్రం ఇస్తే మూడు వారాల పాటు ఆధార్ సేవలు కల్పించి తర్వాత ఇంతవరకు ఏ సచివాలయం లో ఆధార్ సేవలు అందుబాటులో లేవని చెప్పారు. కావున అధికారులు కల్పించుకొని ప్రజలు తమ ఆధార్ కార్డులను నవినీకరించుకునే విధంగా నేటి నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తుంటే వేంపల్లె లో ఆధార్ సేవలు అందడం లేదని అన్నారు. కావున అధికారులు స్పందించి ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని తెలిపారు.

# అగాపే ఆశ్రమంలో వై.ఎం.సి.ఎ అన్నదానం


**యాడికి మే 07 సూర్య న్యూస్** మండలం లో నికమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో యాడికి మండలం క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎం.సి.ఎ పాస్టర్స్) బృందం వారు నూతనంగా అసోసియేన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆశ్రమంలోని నిరాశ్రయులకు




పాస్టర్స్ అంతా కలసి భోజనాలు వడ్డించి అన్నదానం చేశారు. రెవ.పాస్టర్ బి.ప్రసాద్,జాన్ సుధాకర్,పాస్టర్ రవి, పాస్టర్ చంద్రసేన,మరియు అసోసియేషన్ మెంబెర్స్ హాజరైయ్యారు.

# శ్రీశైల ద్వార క్షేత్రాలలో నేటి నుండి ప్రత్యేక పూజలు

**శ్రీశైలం(దేవస్థానం) మే 07 సూర్య న్యూస్ :** లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం నుండి 11.05.2025 వరకు అనగా 4 రోజులపాటు శ్రీశైల ద్వారాక్షేత్రాలలో అక్కడి అధి దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నది. చతుర్ద్వార అర్చనగా పిలువబడే ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి ఆయా ద్వారక్షేత్రాలలో ప్రత్యేక పూజలను జరిపించిన తరువాత చివరి రోజున అనగా







12.05.2025 శ్రీశైలంలో శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలను జరిపించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని గిరిప్రదక్షిణ అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ అర్చనలలో ప్రతి ఆలయంలోను శ్రీస్వామి వారికి మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన జరిపించబడుతాయి. ఈ విశేష కైంకర్యంలో శ్రీశైల దేవస్థానం తరుపున ప్రతీ ఆలయంలోను అక్కడ అధిదేవతలకు వస్త్రాలు సమర్పించబడుతాయి. అదే విధంగా ప్రతీ ఆలయంలోను అర్చక సత్కారం చేయబడుతుంది. ఈ సత్కార కార్యక్రమంలో ఆయా ఆలయాలలోని ప్రధాన అర్చకులకు, ఉపప్రధానార్చకులకు దేవస్థానం తరుపున వస్త్రాలు, శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదాలు మరియు సంభావనయూ అందజేయబడుతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 08.05.2025 శ్రీశైలక్షేత్ర తూర్పుద్వారమైన ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలోనూ, 09.05.2025 దక్షిణ ద్వారమైన కడప జిల్లాలోని సిద్ధవటంలోనూ, 10.05.2025న పశ్చిమద్వారమైన తెలంగాణా రాష్ట్ర జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపురంలోనూ, 11,05,2025న నాగర్కర్నూలు జిల్లాలోని ఉత్తరద్వారమైన ఉమామహేశ్వరంలో పూజలను నిర్వహించడం జరుగుతుంది. చివరగా 12.05.2025న ఈ దేవస్థానములో శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా విశేషపూజలు జరుగుతాయి. శ్రీశైలానికి నేరుగా రోడ్డుమార్గం లేని పూర్వపు రోజులలో ఈ నాలుగు క్షేత్రాల మీదుగా భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవడంతో ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైల ద్వార క్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# తొలకరి నాటికి మరమ్మతులు పూర్తి చేయండి

## అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం

**ఏలూరు మే 07 సూర్య న్యూస్:** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కాలువల మరమ్మతుల పనులు తొలకరి నాటికి పూర్తి చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులనుఆదేశించారు.దెందులూరులో రూ.77.45 లక్షల వ్యయంతో చేపట్టిన సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. కాలువ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సీతంపేట కాలువపై సైఫన్ మరమ్మతులతో ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దెందులూరు నియోజకవర్గం



అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వాన్ని, కొందరు కావాలనే సామాజిక మాధ్యమాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు దెందులూరు సమీపంలో నిరుపయోగంగా ఉన్న రైల్వే లోలెవెల్ బ్రిడ్జిని ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. వర్షాకాలంలో వరద నీరు పోటెత్తి సందర్భాల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

---

### వాసవి మాత జయంతి వేడుకలకు

## హాజరైన తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట మే 07సూర్య న్యూస్ :** వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం లో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, కొత్త కొండబాబు,వాసవి బీటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజర య్యారు.ఈ సందర్భంగా రమేష్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతలకు తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,కొత్త శ్రీరామకృష్ణ, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను, కోరమూరు బుజ్జి,దారా శ్రీనివాస్, చిత్రపు బాబు, బొండాడ జగన్, వి నాగసత్య, బి వీరసత్య, పొట్టి రాజేష్, రామానుజ, కాకి ఆనంద్, బోండా అయ్యప్ప, బొండాడ రాజేష్ ఇతరులు పాల్గొన్నారు.




### దివ్యాంగులకు ఆర్టిఫిషల్ లింబ్ కార్పొరేషన్ సంస్థ ద్వారా

## ట్రై సైకిళ్లు విత్ బ్యాటరీ ట్రై సైకిళ్లు వీల్ చైర్ పంపిణీ

**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) కృషి ఎనలేనిది**

**ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో మే07 సూర్య న్యూస్** జిల్లా లోని నందిగామ పట్టణం కెవిఆర్ కళాశాల నందు బుధవారం నాడు నందిగామ నియోజకవర్గం 4 మండలాలు మరియు నందిగామ పట్టణానికి చెందిన 167 దివ్యాంగుల లబ్ధిదారులకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు,అధికారులు మరియు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని ట్రై సైకిళ్లు,ట్రై సైకిళ్లు విత్ బ్యాటరీ, వీల్ చైర్ ఐదు రకముల ఉపకరణాలను ఉచితముగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరువేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద వారికి సాయం చేయటంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నారు. ట్రై సైకిళ్లు, వీల్ చైర్ అందుకున్న లబ్ధిదారులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.తంగిరాల సౌమ్యమాట్లాడుతూ ఇటువంటి బృహత్కరమైన ఈ కార్యక్రమానికి హాజరవడం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని తో కలసి లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేయడం సంతోషకరమని గత ప్రభుత్వంలో లబ్ధిదారులు ఉపకరణాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న పార్టీలకు అతీతంగా వేరే ఆలోచన లేకుండా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని అలెంకో (ఆర్టిఫిషల్ లింబ్ కార్పొరేషన్) సంస్థ వారితో చర్చలు జరిపి అతికొద్ది సమయంలోనే లబ్ధిదారుల వినియోగ నిమిత్తం ఉపకరణాలను తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల వలన నందిగామ నియోజకవర్గంలో వరి రబీ పంట బాగా దెబ్బతినడంతో జిల్లా కలెక్టర్ తో ఎంపీ చిన్ని మాట్లాడి రైతుల పక్షాన నిలబడి నియోజకవర్గంలో పది వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా ఒప్పించడం జరిగినది.ఈ సందర్భంగా నియోజకవర్గ రైతాంగ సోదరుల తరపున తంగిరాల సౌమ్య చిన్ని కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



### రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో

## నూతన రైస్ కార్డుల నమోదు

**కాకినాడ బ్యూరో మే 07 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో నూతన రైస్ కార్డుల నమోదుతో పాటు రైస్ కార్డులకు సంబంధించి మరో 6 సేవలను గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా బుధవారం నుండి ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు నూతన రైస్ కార్డుల కోసం ఇప్పటి వరకూ అందిన ధరఖాస్తులను, కొత్తగా పెట్టుకునే ధరఖాస్తులను సచివాలయాలలో ఏపి సేవా ప్లాట్ ఫారమ్ ద్వారా నమోదు చేసేందుకు మండల, సచివాలయ సిబ్బందిని సంసిద్ధం చేసామని ఆయన తెలిపారు. అలాగే నూతన రైస్ కార్డుల నమోదుతో బాటు రైస్ కార్డుల విభజన, రైస్ కార్డులలో సభ్యుల చేర్చడం, సభ్యుల తొలగింపు, రైస్ కార్డు సరండర్ చేయడం, కార్డులో చిరునామా మార్పు, తప్పుగా నమోదైన రైస్ కార్డు ఆధార్ సీడింగ్ సవరణ సేవల కొరకు కూడా ప్రజలు సచివాలయాలను సంప్రతించ వచ్చునని తెలియజేసారు.రైస్ కార్డులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఈ సేవలను జిల్లాలో అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.



### ఇరువురు పేషెంట్లకు రక్తదానం చేసిన

## ఆరుగురు రక్తదాతలు

**గుంతకల్లు మే 07 సూర్య న్యూస్ :** పట్టణంలో ఇరువురు పేషెంట్లకు రక్తదానం చేశారు.ఏ పాజిటివ్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ టి.ఆర్.డి ప్రేమ్ కుమార్,ఓ నెగిటివ్ రైల్వే ఎంప్లాయ్ షేక్షావలి, ఏ పాజిటివ్ రైల్వే ఎంప్లాయ్ బాబు,బి పాజిటివ్ గవర్నమెంట్ హాస్పిటల్ సెక్యూరిటీ గార్డ్ ప్రవీణ్ కుమార్, బి పాజిటివ్ దౌల్తాపురం ఆంజనేయులు, ఏ పాజిటివ్ కొత్తపల్లి రవి ఈ ఆరుగురు రక్తదానం చేశారు. ముగ్గురు రక్తదాతలు గోపి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. అలాగే మిగిలిన ముగ్గురు రక్తదాతలు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు.ఈ ఆరుగురి రక్తదాతలకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని లెజెండ్ అధ్యక్షులు రంజాన్ తెలియజేశారు.ఈ రక్తదాన కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయ్ రాజేష్ ,చిప్పగిరి నాగరాజు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.






### నూతన ఎస్ఐను కలిసి...

## సన్మానించిన సర్పంచులు

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 07 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా లో ని చిప్పగిరి నూతన ఎస్సైగా గత నాలుగు రోజుల కిందట బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ ఏపీ శ్రీనివాసులను చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవింద రాజులు, కుందన గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం వేరువేరుగా కలిసి శాలువా పూలదండలతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచులు విలేకరులతో మాట్లాడుతూ, మర్యాదపూర్వకంగా నూతన ఎస్సైని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో మమేకమై ఆ సాంఘిక కార్య కలాపాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తారని తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండ హేమాంజనేయులు, పురుషోత్తం, శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నట్లు తెలిపారు.





## అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి

**కాకినాడ బ్యూరో/ సామర్లకోటమే 07 సూర్య న్యూస్** మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా స్థానిక బల్ల మార్కెట్ సెంటర్ లో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరికి ఘన నివాళులర్పించారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సైపరెడ్డి యువరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, అల్లూరి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి దేశం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం పై పోరాడి కేవలం 27 సం వయసులో ప్రాణ త్యాగం చేసారని గిరిజనులు కోసం జీవితం వెచ్చించారని చెప్పారు. నేటి పాలకులు గిరిజన హక్కులకు భంగం కలిగిస్తూ అటవీ సంపద దోచుకోవటానికి అటవీ మార్గం గుండా 4లైన్ల రోడ్ వేస్తూ ఆదానికి కట్టబెట్టటానికి చూస్తున్నారని చెప్పారు. గిరిజన పోరాటానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కరణం గోవిందరాజ్, బాలం శ్రీనివాస్, కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీనివాస్, బాలం సత్తిబాబు ప్రవీణ్ పాల్గొన్నారు.



### ఆ.ర్డి.టి.సంస్థ పై విధించిన...

## ఎఫ్.సి.ఆర్ పునరుద్ధించాలి

**యాడికి మే 07సూర్య న్యూస్** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డిటి సంస్థపై విధించి ఎఫ్ సి ఆర్ పునరుద్ధరించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఆ.ర్డి.టి. ట్రస్ట్ 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్, అన్నె ఫెర్రర్ దంపతులచే ఆ.ర్డి.టి.సంస్థ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో స్థాపించబడినదని గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలించడానికి ఈ సంస్థ ఎంతగానో కృషి చేసిందని విద్య, వైద్యం, పేదలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉచితంగా 80 వేల ఇళ్ల నిర్మాణం, ఆ.ర్డి.టి.సంస్థ జిల్లాలోని బత్తలపల్లి, కళ్యాణదుర్గం,కనేకల్ క్రాసింగ్ లలో ఆసుపత్రుల ద్వారా పేదలకు వైద్యసేవలు అందించడంతోపాటు పల్లెల్లో నిరక్షరాస్యులకు విద్యా బోధన కార్యక్రమాలను, నిర్వహించి ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఇటువంటి ఆర్డిటి సంస్థ సేవలను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయడం బాధాకరమన్నారు. అలాంటి సంస్థ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నందున దానిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి కు వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు,సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్ సిపిఐ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**విడవలూరు మే 07 సూర్య న్యూస్ :** విడవలూరు గ్రంథాలయంలో వేశారు విజ్ఞాన శిబిరం సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లైబ్రరీ యన్ నిరూప చిన్నారులకు ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం పలు పోటీలు నిర్వ హించడం జరి గింది.ఈ కార్యక్ర మంలో ఎన్జీవో శేఖర్ బాబు, సురేం దర్ బాబు పాల్గొన్నారు.



---

### ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను...

# సీజ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్

**రాయదుర్గం మే 07 సూర్య న్యూస్** ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు వసూలు కాకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో రకరకాల పేర్లతో గ్రూపులు రాయదుర్గం పట్టణ వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడి పుస్తకాల వ్యాపారం అరికట్టాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్లో చేసుకుంటే మరొక ఫీజు అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు, ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా విద్యార్థులలో బేధాలు ఉండే విధంగా చదువుకున్న వాడికి ఒక గ్రూపు తక్కువ చదువుకున్న వారికి ఒక గ్రూపు అంటూ టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఇలా రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసి ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు రూపాన వసూలు చేస్తున్నారని మండిపడ్డారు,ఒకటవ తరగతికి 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు, ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంవత్సర పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ నిబంధన తుంగలో తొక్కుతూ పుస్తకాలు 9000 నుంచి 15వేల రూపాయల వరకు ఒక తరగతికి విక్రయిస్తున్నారని మండిపడ్డారు, పుస్తకాల వ్యాపారంతో పాటు స్టేషనరీ వ్యాపారం కూడా చేస్తున్నారని పేర్కొన్నారు,పట్టణంలో చాలా విద్యాసంస్థలు అద్దె అపార్ట్మెంట్లలో నిర్వహిస్తూ అనుమతులు లేకుండా కనీసం విద్యార్థులకు ఆహారల దాకరమైనటువంటి వాతావరణం లేకుండా క్రీడా మైదానం లేకుండా సరైన వసతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తూ కేవలం ఫీజులు వసూలు చేయడమే ధ్యేయంగా చేస్తున్నారని మండిపడ్డారు,ఇప్పటికే ఆర్డీవో సార్ గారికి అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ధర్నాల రూపంలో తెలియజేసిన ఏ ఒక్క విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు,ఆర్డిఓగారు స్పందించి



కరువు జిల్లా విద్యార్థుల తల్లిదండ్రుల కష్టాలు తీర్చేందుకు ఒక విద్యాశాఖ అధికారిని కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్ట ఎందుకు నియమించి పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని పేర్కొన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ యోగేందర్ మంతేష్ నవీన్ పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేటి బాలలే రేపటి పౌరులు :లైబ్రేరియన్ రాజేశ్వరి







**కొడవలూరు మే07 సూర్య న్యూస్** నేటి బాలలే రేపటి పౌరులని చిన్నతనంలోనే ప్రతిరోజు అర్ధగంట వ్యాయామం చేయడం అలవాటు చేసుకుంటే మంచి ఆరోగ్యం పాటు క్రమశిక్షణ కలిగిన యువతగా రాణిస్తారు అన్నారు. కొడవలూరు లైబ్రేరియన్ రాజేశ్వరి అన్నారు. వేసవి శిక్షణ శిబిరం తరగతుల్లో భాగంగా బుధవారం నాడు కొడవలూరు లైబ్రరీ లో పిల్లలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్యానం యోగ చేయడం ద్వారా జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. పిల్లలకు నీతి కథలు చదివించటం తెలుగు పదాలు డిక్టేషన్ పెట్టటం లాప్టాప్ లో కోతి సింహం నీతి కథలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

### వరలక్ష్మికి సేవాలాల్ సేన..

## సభ్యుల చేయూత

**పినపాక మే 07సూర్య న్యూస్** ఎన్నో ఏళ్లుగా సరిగ్గా మాటలు రాని చిన్నారులకు తన కిడ్డి స్కూల్ ద్వారా విద్యా బోధనలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు




బోగినేని వరలక్ష్మి ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. అయితే వరలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే గాల్ బ్లాడర్ ఆపరేషన్ చేయించుకుని ఇంట్లోనే చికిత్స పొందుతున్న విషయాన్ని మానవతా దృక్పథతో ముందుకు వచ్చినమణుగూరు మండల సేవాలాల్ సేన కమిటీ సభ్యులు వరలక్ష్మిని స్వయంగా తన గృహం కెళ్ళి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుని మేము మీకు అండగా ఉన్నామని అధైర్య పడవద్దు అని ధైర్యాన్ని అందించారు. . అనంతరం ఇంటి ఆర్థిక పరిస్థితి గమనించిన సేవాలాల్ సేన సభ్యులు 30 కేజీల బియ్యం, మరియు వేయి రూపాయలు చేతికిందించి తమ ఉదర స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో, మణుగూరు మండల సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల , మణుగూరు మండల గౌరవ అధ్యక్షుడు గుగులోత్ రమేష్ , మణుగూరు మండల అధ్యక్షుడు గూగులోత్ రవికుమార్ నాయక్ ,మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మరియు మహిళ ఉపాధ్యక్షురాలు గుగులోత్ కవిత పాల్గొన్నారు.

### జై జవాన్ మేరా భారత్ మహాన్ అంటున్న

## యమ్ఎచ్పిస్ నూర్ అహమ్మద్

**ఆదోని మే 07సూర్య న్యూస్** నిన్న అర్ధరాత్రి మన దేశ యుద్ధ విమానాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్ర వాద స్థావరాల పై దాడి చేయడం ఎంతో సంతోషాన్ని





కలిగించింది. పెహెల్గాంలో పాకిస్తానీ ముష్కరముమూకల దాడిలోఅసువులు బాసిన అమరులకు వారి కుటుంబాలకు న్యాయం చేసేందుకు మన సైన్యం రంగంలోకి దిగి విజయం సాధించడం ఎంతో గొప్ప విషయం.ఇందుకు భారత సైన్యానికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అభినందనలు తెలియజేస్తుంది. ఈ దాడులు ఇలాగే కొనసాగించి పాకిస్థాన్లో ఉన్న ఏ ఒక్క ఉగ్రవాదిని ఉగ్రవాదు క్యాంపు మిగలకుండా భీకర దాడులు చేసి ఉగ్రవాద పునాదులను తుత్తునీయాలు చేయాలని, చేయాల్సిన బాధ్యత మన భారత సైన్యానికి ఉన్నది కావున ఈ పనికి భారత ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇచ్చి భారత సైన్యము పాకిస్థాన్లో ఉన్న ప్రతి ఒక్క ఉగ్రవాదిని అంతం చేసినందుకు ఉగ్రవాద శిబిరాలను క్యాంపులను పూర్తిగా నేలమట్టం చేసే వరకు విశ్రమించరాదని విజ్ఞప్తి చేస్తున్నాము.దీనికి భారతదేశ ప్రజలందరూ మీకు తోడుగా ఉన్నామని మన వీరుల సైన్యానికి తెలియ చేసుకుంటున్నాము. పాకిస్తాన్లో ఉగ్రవాదం అంతం చేయడమంటే ప్రపంచమంతా ఉగ్రవాదం లేకుండా చేయడమే కాబట్టి భారతదేశం చేసే పని కేవలం భారతదేశాన్ని కాకుండా మొత్తం ప్రపంచంలో శాంతినెలకొల్పేందుకు దోహదపడుతుంది. కాబట్టి ప్రపంచ దేశాలు కూడా ఘన ఇండియా తో కలిసి వచ్చి పాకిస్తాన్లో ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రపంచంలో అన్ని దేశాలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాము. అంతర్జాతీయ చట్టాల ప్రకారం కూడా భారతదేశము ఇతర దేశాల్లో ఉన్న ఉగ్ర స్థావరాలు తమ దేశంపై దాడి చేయగలరని అనుకుంటే ఖచ్చితంగా ఆ స్థావరాలని ధ్వంసం చేసే హక్కు మనకుంది.కాబట్టి పాకిస్తాన్లో ఉగ్రవాదాన్ని మొత్తం తుడిచిపెట్టేంతవరకు మన సైన్యాలు ఆగరాదని ఆకాంక్షిస్తున్నాము.దీనికోసం భారత దేశ ప్రతి పౌరుడు సైన్యానికి అండగా ఉంటాడు,వీలైతే సైన్యంతో పాటు ప్రతి పౌరుడు రంగంలో దిగడానికి కూడా సిద్ధంగా ఉన్నాడని తెలియజేసుకుంటున్నాం.జయహో హిందుస్థాన్ జై హో హిందుస్థాన్ సైన్యం భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి పాకిస్తాన్ ఉగ్రవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనిపత్రిక ముఖంగా తెలియజేసారు.

### అల్లూరి సీతారామరాజుకు

## ఘన నివాళి

**విడవలూరు మే 07 సూర్య న్యూస్** అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా విడవలూరు ఎంపీడీవో టి నగేష్ కుమారి బుధవారం నాడు మండల ప్రజా పరిషత్



కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయక తెల్ల వాళ్లతో పోరాటం చేసి ప్రాణాలను కోల్పోయిన విప్లవకారుడుని ఆమె చెప్పారు. స్వాతంత్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపి ఆర్ డి మస్తాన్ ఖాన్, ఎన్ఆర్ఈజీఎస్ టి ఏ. ఇలియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ...

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**76 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు మే 07 సూర్య న్యూస్:** మే12 వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మే12 వ తేది నుండి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మొదటి సంవత్సరం నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 15501 మంది జనరల్ విద్యార్థులు, 791 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం 16292 మంది విద్యార్థులు 52 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారని,2 వ సంవత్సరానికి సంబంధించి 4437 మంది జనరల్ విద్యార్థులు, 595 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం రెండో సంవత్సరానికి 5032 అంది విద్యార్థులు 24 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారన్నారు, ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్న పత్రాలను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని, ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాల వద్దకు ఎస్కార్ట్ తో తీసుకొని వెళ్లాలని, ఉదయం పరీక్షల నిర్వహణ అనంతరం ఎస్కార్ట్ తో పోస్ట్ ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి పోస్టల్ ద్వారా





పంపించవలసి ఉంటుందన్నారు, సాయంకాలం నిర్వహించిన పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ల నందు భద్రపరిచి మరుసటి దినము ఆ పరీక్ష పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు ఎస్కార్ట్ తో తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారుల ను ఆదేశించారు.మున్సిపాలిటీ వారు పరిష కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ మున్సిపాలిటీ వారిని ఆదేశించారు.జిల్లా పంచాయతీ వారు. రూరల్ ప్రాంతంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిపిఓ కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు.విద్యాశాఖ వారు పరీక్షల సమయంలో ఆర్ఐఓ సమన్వయంతో ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యేలా చూడాలని, పరీక్ష కేంద్రాల నిర్వహణలో ఫ్లేయింగ్ స్క్వాడ్ నందు ఇద్దరు రెవిన్యూ అధికారులు ఉండేలా చూడాలని అన్నారు.లేబర్ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ లను క్లోజ్ చేయించాలన్నారు.ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు ఆ రూట్లో తిరిగేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచుకొని ఆశా వర్కర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.పోస్టల్ డిపార్ట్మెంట్ పరీక్ష కేంద్రాల నుండి వచ్చినటువంటి పత్రాలను జాగ్రత్తగా పోస్ట్ చేసేలా చూడాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల లో విద్యుత్ అంతరాయం కలవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.డివిఈవో వారు ఆర్ఐవో వారి సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు.సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి, డివిఈఓ సురేష్ బాబు, జడ్పీ సీఈవో నాసరా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర

## ఎంతో ముఖ్యం

**పదిలో టాపర్ గా నిలిచిన విధ్యార్థి జస్వంత్ రెడ్డి**

**కలెక్టర్, ఎస్పీ, డిఇఓ లచే ప్రశంస పత్రం**

**వేంపల్లె మే 07 సూర్య న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్న, పెద్దల పట్ల వినయ విధేయత చూపాలన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వేంపల్లె



మండల విద్యాశాఖ అధికారులు బేబి, స్టాలిన్ ఐజాక్ లు వెల్లడించారు. ఇటీవల విడుదల్కైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రుద్ర.గంగా జస్వంత్ రెడ్డి 592 మార్కులతో టాపర్ గా నిలిచాడు. టాప్ టెన్ విద్యారత్నాల్లో ఐదో స్థానం సంపాదించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా స్థానిక ఎంఇఓలు బేబి, స్టాలిన్ ఐజాక్ లు ఆ విద్యార్థిని అభినందించారు. అలాగే హెచ్ ఎం నాగ ఆంజనేయులను కృతజ్ఞత తెలిపి, అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎదైనా సాధించగలమని, ఆ విద్యార్థి ప్రతిభే అందుకు నిదర్శనం అన్నారు. చదువులతో తమ భవిష్యత్ ని మైరుగ్గా రూపొందించవచ్చని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### అకాలవర్షం భారీగా...

## నష్ట పోయిన రైతులు

**చౌడేపల్లి మే 07 సూర్య న్యూస్ :** అకాల భారీ వర్షాలు భారీ ఉరుములతో కూడిన ఈదురుగాలులకు మామిడి ఇతర ఉద్యాన పంటలుచౌడేపల్లి, గంగవరం, పెద్దపంజాణి,పలమనేరు రూరల్ మండలంలో అన్ని ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షంతో పాటు ఈదురుగాలకు మామిడి.టమేటా అనేక రకాల ఉద్యాన పంటలు అన్ని నేలమట్టం, బారీ వర్షాలు బలమైన ఈదురు గాలులకు కోత దశలో ఉన్న మామిడి టమేటా తదితర ఉద్యాన పంటలు పూర్తిగా దెబ్బతింది వరుసక్రమంగా వారం రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు ఉద్యాన పంటలు అన్ని పూర్తిగా నేలపాలు అవుతున్నాయి రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ప్రతి సారి ఈ మే నెలలో కురిసే అకాల వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరిగి చెట్లలోని కాయలు నేల రాలిపోయి నష్టపోతున్నారు.రాలిన కాయలను మార్కెట్టుకు తీసుకుపోతే అడిగేవాడు లేడు ఏదో వాళ్ళకు తోచింది బిక్షం లాగా తీసుకునే పరిస్థితి ఏర్పడింది ఒక మూట 60 కిలోల కాయలకు వుంద రూపాయలు ఇస్తున్నారు ఆటో బాడుగకు కూడా చాలదని రైతులు వాపోతున్నారు.పకృతి వైపరీత్యాల కారణంగా సంభవించే విపత్తుల కారణంగా సంభవించే అకాల వర్షాలకు నష్టపోతున్న ఉద్యాన రైతులకు ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



### చారాల గ్రామ పంచాయతీ లో జరిగిన అవకతవకలపై

# విజిలెన్స్ విచారణ చేయాలి

**చౌడేపల్లి మే 07 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామ పంచాయతీ లో షాడో సర్పంచ్ చేతి వాటం పై జిల్లా కలెక్టర్ విజిలెన్స్ విచారణ చేయించాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు. చారాల గ్రామ పంచాయతీ లో ప్రస్తుతం పనిచేస్తున్న సర్పంచ్ మహిళ కావడంతో ఆవిడ స్థానం లో వాళ్ళ బావ షాడో సర్పంచ్ గా చలామని అవుతూ గ్రామపంచాయతీ నిధులు ప్రక్కదారి పట్టించడం జరిగింది.ఇలా పక్కదారి పట్టిన నిధులపై సమాచార హక్కు చట్టం ఉద్యమ కారుడు, కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ సమాచారం కోరడం తో బయటపడ్డ నిధులు గోల్ మాల్, 14 వ ఆర్థిక సంఘ నిధులలో చారాల లో బోరు,స్టార్టర్ రిపేరు అన్నారు, ఇప్పటికి మంప్పై సార్లు రిపేరి చేసినట్లు యం.బుక్ చేశాడు. ఐతే అది తప్పు అని తేలింది. అలాగే సచివాలయం దగ్గర ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు చెల్లించినాము అన్నారు సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ లేక త్రిఫేస్ ట్రాన్స్ ఫార్మర్ కా అనే విషయం రాయలేదు, అతను కట్టుకున్న ఇల్లు కూడా ఇందిరమ్మ ఇల్లు ముత్యాల క్రిష్ణప్ప పేరుతో వచ్చింది. అంతే కాకుండా శ్రీవారి ట్రస్ట్ ద్వారా యస్సి కాలనీలో దేవాలయం నిర్మాణం చేపడతామని వచ్చిన డబ్బులు ఏమిచేశాడో తెలియదు, అన్నిచోట్ల దేవాలయాలు పూర్తి అయ్యాయి.అక్కడితో ఆగలేదు గ్రామంలో అంగన్ వాడి కార్యకర్త కు సంబందించిన భూమిని వడ్డీభోగం అని పెట్టుకొని, ఆవిడకు తెలియకుండా సదరు భూములకు సంబందించిన పాసుపుస్తకాలు చేయించుకున్నాడు. అంతే కాకుండా ఇతను గ్రామంలో పెద్దమనిషికా చలామణి అవుతూ ప్రజలకు నూటికి పదిరూపాయల వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. అంతే కాదండోయ్ మాజుమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడు అని చెప్పుకుంటూ చెరువును ఆక్రమించాడు, పసలమంద ఆక్రమించాడు,గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇతని ఆక్రమణలకు ఎవరూ ఓటు వేయరని, నాదగ్గరకు వచ్చిఇతను, ఇతని తమ్ముళ్ళం నా కాళు ళ్ళపట్టుకున్నారు. అంతే కాదండోయ్ ఇతను స్వయాన మా మామ కూతురిని, 16 సంవత్సరాలు పూర్తి కాకముందే



లేపుకెళ్ళిపోతే ఆరోజు ఇతను, ఇతని కుటుంబ సభ్యులు వచ్చి మా ఇంట్లో తలదాచుకున్నారు. ఇప్పుడు షాడో సర్పంచ్ గా చలామణి అవుతూ 14 వ ఆర్థిక సంఘం నిధులు కురప్పల్లి లో కొత్త మోటారు, పంపు సెట్టు వేయిస్తామని నిధులు స్వాహా పేజి నెబర్ 20,చారాల గ్రామంలో స్టార్టర్ రిపేరి స్వాహా పేజి నెంబర్ 23,ఓదుల పేట బోరు బావి వద్ద నుండి గంగిరెడ్డి ఇంటి వరకు పైపులైన్ పొడిగించారు. పేజి నెంబర్ 16,చిట్టెమ్మ ఇంటి వద్ద నుండి చెన్నరాయస్వామి గుడి వరకు పైపులైన్ పొడగింపు, పేజి నెంబర్ 27,సచివాలయం నుండి రెడ్డెప్ప రెడ్డి ఇంటి వరకు పైపులైన్ నిర్మాణం, ఇక్కడ ఒక విషయం ఏమిటంటే చిట్టెమ్మ ఇల్లు, రెడ్డెప్ప రెడ్డి ఇల్లు ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. ఐతే సచివాలయం నుండి రెడ్డెప్ప రెడ్డి ఇంటివద్దకు పైపు లైన్ వేశాక తిరిగి అదే వరుసలో ఇంకో పైపులైన్ నిర్మాణం ఎందుకు చేశారు, అలాగే రైస్ మిల్లు నుర్ఘుడి ఆర్.బి. రామచంద్రారెడ్డి ఇంటి వరకు పైపు లైన్ నిర్మాణం. అంటే రోడ్డుకు ఇరువైపులా పైపులైన్ నిర్మాణం చేస్తారా? ఒకసారి ఆలోచించండి. చారాల లో రాజారెడ్డి ఇంటి వద్ద కల్వర్ట్ నిర్మాణం అన్నారు. ఎక్కడ నిర్మాణం జరిగినదో విజిలెన్స్ అధికారులు తేల్చాల్సిన విషయం, అలాగే సచివాలయం వద్ద ట్రాన్స ఫార్మర్ ఏర్పాటుకు చలాన్ కట్టారు,ప్రస్తుతం నాలుగు వందల మీటర్లు కేబుల్ వేసి, పంటపొలాల మధ్య కేబుల్ వేశారు, దీనికి విద్యుత్ అధికారులు ఎలా అనుమతులిచ్చారు. కేబుల్ వేయాలంటే కనీసం ముప్పై మీటర్లు దాటితే కంపల్ సరీ పోల్స్ వేయాలి. ఐతే నాలుగువందల మీటర్లు ఎలా కేబుల్ వేశారు. దీని పైన కూడా విజిలెన్స్ అధికారుల విచారణ చేయాల్సి ఉంది. అలాగే కురప్పల్లి లో వెఃకటప్ప ఇంటి వద్ద నుండి నారాయణ ఇంటి వరకు పైపులైన్ నిర్మాణం అధికారులు విచారణ చేయాలి. అంతే కాదండోయ్ సర్పంచ్ సర్ఘుతకాలు సైతం ఫోర్జరీ చేశాడం, యం. బుక్కులలో ఒకలా సంతకం, మినిట్స్ పుస్తకమంలో ఒకలా సంతకం, అలాగే కొందరు వార్డు మెంబర్లు రారు.వాళ్ళ సంతకాలు కూడా ఈ షాడో సర్పంచ్ పెట్టడం గమనార్హం, ఇతను పెట్టక పోతే, ఇతను అవినీతి చేయకపోతే విజిలెన్స్ విచారణ చేయించడానికి ముందుకు రావాలి అంటూ సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటి వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు.

ఆపరేషన్ సింధూరతో పాకిస్తాన్ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించిన

# త్రివిధ దళాలకు జోహార్

**బీసీవై పార్టీ రాయదుర్గం అధ్యక్షులు న్యాయవాది గౌని ప్రతాపరెడ్డి**

**రాయదుర్గం మే 07 సూర్య న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పెహల్ గామాలో హిందువా,ముస్లిమా అంటూ ఒక్కొక్కరి మతం అడిగి తెలుసుకొని మరీ హిందూ



టూరిస్టులపై ఉగ్రమూకలు జరిపిన దాడిని ఖండిస్తూ ఉగ్రవాద స్థావరాలను మట్టి కరిపించిన త్రివిధ దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. 78 సంవత్సరాలుగా భరతమాత ఎదుర్కొంటున్న దాడులకు, నష్టాలకు, బలిదానాలకు అవమానాలకు, సహనానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. శత్రు శేషం లేకుండా శాశ్వత పరిష్కారంతో భరతమాత నుదుట సింధూరం దిద్దాలి అంటూ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ యావత్ భారతదేశం గర్విస్తోందని తెలిపారు. భారత్ మాతాకీ జై అంటూ ఆయన నినదించారు. ప్రతి ఒక్క వీర జవాన్ కు వీర మహిళాజవాన్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల నుదిటి సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత ఆర్మీ మహిళా మణుల చేతులతోనే వారికి పుట్టగతులు లేకుండా చేయడం వల్ల యావత్ భారతావని గర్విస్తోందని, మహిళామణుల నేత్రత్వంలోనే ఈరోజు జరిగిన ప్రెస్ మీట్ కూడా జరగడం అందులో హిందూ, ముస్లిం వీర మహిళలే ముందుండి నడిపించిన విధానం మన దేశంలోని నారీ శక్తికి నిదర్శనం అని ఆయన కొనియాడారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన





**హొళగుంద మే 07 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

## సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో గిడ్డయ్య**

**చిన్న గొట్టిగల్ మే 07 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని మైనారిటీలు



క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలు క్రైస్తవులు అభ్యున్నతి ఆర్థిక పురుగు అభివృద్ధి జీవనోపాధి కల్పన దిశగా బ్యాంకులు అనుసంధానంతో సబ్సిడీ రుణాలను ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ముస్లింలు క్రైస్తవులు 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు కుల ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ వయసు నిర్ధారణ సర్టిఫికెట్ కలిగి ఉండి ఈ నెల 25-5-2025 తేదీ లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా మైనారిటీలకు లక్ష నుండి 8 లక్షల వరకు రుణాలు మరియు క్రైస్తవులకు మైనారిటీలకు లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు అందజేస్తారు అన్నారు. అంతేకాకుండా ఎంపికైన వారికి 50% సబ్సిడీ మంజూరు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గడ్డయ్య తెలిపారు.

## ఆర్.టి.ఐ. ద్వారా దస్త్రాల పరిశీలన

**నోటిఫికేషన్ క్యాన్సిల్ చేసినట్లు తెలిపిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**పార్వతీపురం మే07 సూర్య న్యూస్ :** సమాచార హక్కు చట్టం ద్వారా పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్త్రాలను పరిశీలించారు



చేశారు. బుధవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓ బిసి పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకర్రావు, గరుగుబిల్లి మండలానికి చెందిన బాధితుడు పెద్దిరెడ్డి అశోక్ తదితరులు ఇలా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు, జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ ఎం.వినోద్ కుమార్ ల సమక్షంలో సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచార దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైద్యారోగ్య శాఖ ద్వారా చేపట్టిన నియామకాలలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలు నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరడం జరిగిందన్నారు. వివరాలతో పాటు దస్త్రాల పరిశీలనకు అనుమతి కోరడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్, నేషనల్ హెల్త్ మిషన్లో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో మెడికల్ అధికారి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాట్ ప్లస్ సూపర్వైజర్, జిల్లా పిపిఎం కోఆర్డినేటర్, అకౌంటెంట్ తదితర ఉద్యోగాలకు ఇచ్చిన నోటిఫికేషన్ నియామకాలు తదితరు వాటిపై పలు ఆరోపణలు తో కూడిన వార్తలు పత్రికల్లో వచ్చాయన్నారు. ఆ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరడం జరిగిందన్నారు. కొన్నింటికి వివరాలు సంతృప్తిగా లేకపోవడంతో దస్త్రాల పరిశీలన కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం దస్త్రాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయమై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు తాను విధుల్లో చేరకముందు కొన్ని నియామకాలు జరిగినట్లు తెలిసిందన్నారు. ఏవైతే ఆరోపణలు వచ్చాయో వాటిని క్యాన్సిల్ చేసినట్లు స్పష్టం చేశారు. క్యాన్సిల్ చేసిన సమాచారాన్ని రాతపూర్వకంగా ఆర్టిఐ ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇన్చార్జ్ బత్తిని మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## జిల్లా విద్యాశాఖాధికారిని కలిసిన శేషం సుదర్శన్

**నెల్లూరు మే 07 సూర్య న్యూస్** జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు ని వారి కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్



మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేషం సుదర్శన్ మాట్లడుతూ ఈ సంవత్సరం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని శేషం సుదర్శన్ పేర్కొన్నారు. అంతే కాకుండా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేలా చొరవ తీసుకోవాలని డీఈఓ ని కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్య కు పెద్ద పీట వేస్తూ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేపడుతుందని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని శేషం. సుదర్శన్ పేర్కొన్నారు.

# వాతావరణంలో మార్పులు పకృతి వ్యవసాయంపై సమావేశం

**రైల్వే కోడూరు మే 07 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం కేంద్రం నందు బుధవారం మండలంఏపీ సీఎం ఎఫ్ నిర్వహణ విభాగం లైన్ విభాగాలతో సమన్వయంతో మండల వ్యవసాయ అధికారి ఎం ఏ ఓ బి మల్లిక అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మల్లికార్జున రాజు ఎంఎస్ అధ్యక్షురాలు పి శివమ్మ ఏపీ సీఎం ఎఫ్ విభాగం సిబ్బంది తో కలసి గ్రామ వ్యవసాయ సహాయకుడు వి ఏ ఏ గ్రామ ఉద్యానవన సహాయకుడు విహెచ్ ఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సి సి ఆఫీస్ బేరర్లు ఓబిలు ఏపీ సీఎం అఫ్ కేడర్లు మాస్టర్ ట్రైనర్లు ఎంప్టీ లు యూనిట్ ఇంచార్జ్లు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లులసమావేశ లక్ష్యాలు ఏపీ సిఎన్ఎఫ్ ప్రభావవంతమైన అమలు కోసం మండల స్థాయిలో కన్వర్జెన్సను బలోపేతం చేయండం సహజ వ్యవసాయ కార్యకలాపాల ద్వారా ఎక్కువ గ్రౌండ్-లెవల్ ఫలితాలను సాధించండి. వివోస్థాయి కార్యకలాపాలు మరియు డేటా నవీకరణలలో కేడర్ల చురుకైన భాగస్వామ్యాన్ని నిర్ధారించండివాతావరణ-స్థిరమైన మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించండి సమావేశ కార్యకలాపాలు ప్రారంభోత్సవం సమావేశం హాజరైన వారందరి ప్రార్థన మరియు ప్రతిజ్ఞతో ప్రారంభమైంది, నిబద్ధత మరియు సహకారం యొక్క స్వరాన్ని ఏర్పాటు చేసింది.

**విభాగ మద్దతు మరియు సూచనలు:** మండల వ్యవసాయ అధికారి ఏవో మల్లికా వివరించారు. ఏపీ సీఎం ఎఫ్ చొరవలకు వ్యవసాయ శాఖ నుండి పూర్తి మద్దతును అందిస్తామన్నారు సహజ వ్యవసాయ పద్ధతులను విజయవంతంగా స్వీకరించడానికి అట్టడుగు స్థాయిలో నిరంతర ప్రయత్నాల అవసరాన్ని నొక్కి చెప్పారు రసాయన నుండి సహజ వ్యవసాయ పద్ధతులకు మారడంలో సవాళ్లను పరిష్కరించడానికి రైతులకు క్రమం తప్పకుండా పర్యవేక్షణ మరియు మద్దతును సూచించారు. ఏపీ సీఎం ఎఫ్ కింద వైవిధ్యభరితమైన పంటల వ్యవస్థలను ప్రోత్సహించడానికి ఉద్యానవన శాఖ నుండి పూర్తి సహకారాన్ని అందించింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు రైతుల ఆదాయం మరియు స్థిరత్వాన్ని పెంచడానికి ఉద్యానవన పద్ధతులను సహజ



వ్యవసాయంతో అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసి సార్వత్రికసూత్రాలకు అనుగుణంగా ఉద్యానవన పద్ధతులపై రైతులకు శిక్షణా సెషన్‌లను నిర్వహించడానికి సిఫార్సు చేయబడింది. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ షర్టు ఏపిఎం విభాగం ఏపీ సీఎం ఎఫ్ కర్యకలాపాల వైపు స్వయం సహాయక బృందాలను ఎస్ హెచ్ జి ఎస్ సమీకరించడంలో షర్ప్ విభాగం నుండి తిరుగులేని మద్దతు హామీ ఇవ్వడం జరిగిందన్నారు జ్ఞాన భాగస్వామ్యం మరియు సామర్థ్య పెంపును సులభతరం చేయడానికి కమ్యూనిటీ సంస్థలతో నిరంతర నిశ్చితార్థం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కేడర్ల కోసం పిఎండిఎస్ విస్తరణ ప్రణాళికను సమర్పించారుకేడర్లు క్రమం తప్పకుండా వివో సమావేశాలలో చురుకుగా పాల్గొనాలని, రైతుల నుండి నవీకరణలను సేకరించాలని మరియు కాఫ్లో పాల్గొనాలని ఆదేశించారు విభాగాలలో అవగాహనను ప్రోత్సహించడానికి వాతావరణ స్థితిస్థాపకత వీడియో సహజ వ్యవసాయ ఇన్‌పుట్‌ల తయారీ మరియు ఉపయోగంపై ప్రాధాన్యత బీజామృతం జీవామృతం మొదలైనవి విభాగాలు మరియు కేడర్‌లు వాటి ప్రయోజనాలు మరియు స్థానిక అనుకూలతను చర్చించాయి పెనగలూరు నుండి మరిన్ని కేస్ స్టడీలను సేకరించాల్సిన అవసరాన్ని గుర్తించింది. మండల్ విజయవంతమైన ఎన్ ఎఫ్ పరివర్తనలను ప్రదర్శిస్తోంది. కొన్ని కేడర్‌లు ఇప్పటికీ రసాయన పద్ధతులను ఉపయోగిస్తున్నాయని గమనించారు అటువంటి పద్ధతులను తగ్గించడం మరియు బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏపీ సీఎం ఎఫ్ లక్ష్యాలను సాధించడానికి వివోస్థాయి కార్యాచరణ ప్రణాళికను చర్చించారు. కాప్ ప్రణాళికను పిఎండిఎస్ ట్రాకింగ్‌తో సమలేఖనం చేయడానికి మరియు వ్యవస్థలను నవీకరించడానికి కేడర్‌లు కీలక నిర్ణయాలు వివో స్థాయి కన్వర్జెన్స్ సమావేశాలలో దృష్టి పెట్టవలసిన ప్రధాన అంశాలు క్రియాశీల భాగస్వామ్యం కేడర్‌లు క్రమం తప్పకుండావివో సమావేశాలకు హాజరవుతున్నారని మరియు దోహద పడుతున్నారని నిర్ధారించుకోండి. రైతు నవీకరణ వివో స్థాయిలో రైతుల నుండి డేటాను సేకరించి నవీకరించండి కే ఏ పి ఇంటిగ్రేషన్ పిఎండి ఎస్ ట్రాకింగ్‌తో కాప్ ని సమలేఖనం చేయండం అవగాహన ప్రచారాలు గ్రామ స్థాయిలో వీడియో మరియు ప్రదర్శన ఆధారితఅవగాహన సెషన్‌లను నిర్వహించండి కేస్ స్టడీ సేకరణ పెనగలూరు మండలం నుండి విజయగాథలు మరియు కేస్ అధ్యయ నాలను సేకరించడానికి ప్రాధాన్యత ఇవ్వండి. రసాయన పద్ధతులను తొలగించండి కేడర్‌లలో సహజ వ్యవసాయ పద్ధతులను పూర్తిగా స్వీకరించడాన్ని ప్రోత్సహించండి కేడర్‌లు క్రమం తప్పకుండా వివో సమావేశానికి హాజరు కావడం మరియు నివేదించడం నిర్ధారించాలిపిఎండిఎస్ పర్యవేక్షణతో సమన్వయంతో కాప్ లను అభివృద్ధి చేసి అమలు చేయాలి అన్ని కేడర్లు రసాయన పద్ధతులను నిలిపివేసి సహజ వ్యవసాయాన్ని పూర్తిగా స్వీకరించాలి. గ్రామ స్థాయిలో వీడియో మరియు డెమో ఆధారిత అవగాహన ప్రచారాలు నిర్వహించబడతాయి వివోలు అంతా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.-

అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా

## బోర్ వెల్ రూము



**చౌడేపల్లి మే 07 సూర్య న్యూస్ :** మండలం లోని ఆమినిగుంట గ్రామ పంచాయతీ బస్టాండ్ లో గ్రామపంచాయతీ కి సంబందించిన బోర్ వెల్ రూము ఉపయోగం లో లేక అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారినది. గత ప్రభుత్వం లో ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకొని వెళ్ళిన ఎటువంటి లాభం లేకపోయినది. ప్రస్తుత ప్రభుత్వం లో ప్రజా సమస్యలు తొందరగా పరిష్కారం అవుతున్నాయని ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాలని ప్రజలు కోరుచున్నారు.

## సహజ యోగాతో శారీరక, మానసిక రుగ్మతలు తొలిగిపోతాయి

**పార్వతీపురం మే 07 సూర్య న్యూస్ :** సహజ యోగాతో శారీరక, మానసిక రుగ్మతలు తొలిగిపోతాయని సహజ యోగా ఏపి స్టేట్ కోఆర్డినేటర్ కె. రామకృష్ణ తెలిపారు.



బుధవారం ఉదయం పార్వతీపురం జూనియర్ కళాశాల క్రీడా స్థలంలో సహజ యోగా ప్రచారం మరియు ధ్యాన ముద్రలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహజ యోగా ఏపి స్టేట్ కోఆర్డినేటర్ కె.రామకృష్ణ మాట్లాడుతూశారీరక, మానసిక రుగ్మతల నుంచి విముక్తి పొందేందుకు సహజ యోగ చక్కనైన మార్గమని అన్నారు. సర్వ జన శ్రేయస్సే లక్ష్యం గా సహజ యోగా విశ్వ వ్యాప్తం అవుతుందని, కుండలిని శక్తి జాగృతి ద్వారా మనిషి తన లో ఉన్న అన్ని రుగ్మతలను సునాయసంగా తొలగించు కొనే శక్తిని పొందుతూ ఇతరులను కూడా శుద్ధి చేసే శక్తిని పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు సుభాషిణి పార్వతీపురం ఇన్చార్జి స్వామి బాబు , సభ్యులు రత్నం, హారతి, ఈశ్వరి,రాఘవ సాంబశివుడు, అప్పలరాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**వాసవి మాత జయంతి ఉత్సవాల్లో కళాశాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు,చిన్నారులు**

**హొలగుంద మే07 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి గుడి వద్ద వాసవి మాత జయంతి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ





సందర్భంగా మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వద్ద వాసవి మాతకు ప్రత్యేక పూజలను జరిపి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు, అనంతరం వాసవి మాత చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు జరిపి స్థానిక బస్టాండు వద్ద మానవాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు కృష్ణమూర్తి శెట్టి, జిటి.వెంకన్న శెట్టి,పద్దు, పాలయ్య, తదితరులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఆరాధ్య దైవం వాసవి మాత జయంతి సందర్భంగా రానున్న రోజుల్లో మండలంలో వాసవి మాత ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకై తమవంతుగా పూనుకుంటామన్నారు. మహిళలు,చిన్నారులు కలశాలతో గ్రామంలో ఊరేగింపు జరిపి వాసవి మాత జయంతిని వైభవంగా జరుపుకున్నారు. అలాగే స్థానిక అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం నందు అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేసి, ఆర్యవైశ్యులంతా కలిసి వాసవి మాత జయంతిని పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాల్ శెట్టి, శ్రీధర్శెట్టి, శివప్ప శెట్టి,జిటి. ప్రసాద్, శ్రీమంత శెట్టి, సింగం సత్య, సుధా, తదితర ఆర్యవైశ్య మండలంలోని వివిధ గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను పరిశీలించిన ఎంపీడీవో

**విడవలూరు మే 07 సూర్య న్యూస్** విడవలూరు మండలంలో ఎస్టి కులాల వారికి నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపును బుధవారం విడవలూరు ఎంపీడీవో టి నగేష్ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని గాదిలదిన్నె దండిగుంట



సచివాలయాలు నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపును ఆమె పరిశీలించారు. ఆమె వెంట పిఓపిఆర్డి ఎస్కే మస్తాన్ ఖాన్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**జగ్గంపేట/ఏలేశ్వరం మే 07సూర్య న్యూస్ :-** ఏలేశ్వరం మండలం రమణయ్యపేట, మార్కండేయపురం గ్రామాలలో త్రాగునీటి సౌకర్యానికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు నూతన బోర్వెల్ లకు ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేపట్టారు. అనంతరం ఏలేశ్వరం వెలుగు కార్యాలయం నందు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు. ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం నందు రైతులకు సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని 90 రోజులపాటు నిర్వహించి అనంతరం 25000 విలువచేసే కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామని అన్నారు. రైతులను అన్ని విధాల







ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,దానిలో భాగంగానే సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. నేను రెండు నెలలు అనారోగ్యం రీత్యా ప్రజలలో లేకపోయినా పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందారని వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీవో సూర్యనారాయణ,జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),సూతి బూరయ్య,పసల సూరిబాబు, చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,బుద్ధ సూర్యప్రకాష్, మైరాల కనకారావు,కొప్పుల బాబ్జి, అలకరాజు,బ్యాంకు రాజు, శ్రీధర్,జిగటాపు సూరిబాబు, పలివెల వేంకటేశ్వరరావు, పలివెల శ్రీను,గంగిరెడ్ల మణికంత,,కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 08 మే, 2025

## బహుజనులకు రాజ్యాధికారం
# బిఎస్పితోనే సాధ్యం

**బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్**

**హిందూపురం ఏప్రిల్ 07సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన సంకల్ప సభ ను జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి





ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా హిందూపురం లో మొదలైన బహుజన సంకల్ప సభను రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించే ర్యాలీగా రైల్వే రోడ్ మీదుగా పెద్ద ఎత్తున కార్యకర్తలతో నినాదాలతో డప్పులతో బ్యాండ్ మేళాలుతో సభ స్థలం కు చేరుకొని అనంతరం జరిగిన బహుజన సంకల్ప సభ కార్యక్రమం లో బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు విద్య వైద్యం ఉపాధి స్వేచ్ఛ సమానత్వాన్ని పొందలేక అగ్రకులాలకు ఊడిగం చేస్తూ అగ్రకులాల వారు పంపి నీ చేసే తాయిలాలకు తలొగ్గి మన బహుజనులు బ్రతుకులు మాత్రం మారలేని దీనస్థితికి చేరుకుంటున్నామే తప్ప అభివృద్ధి వైపు మనలను వారు నడిపించడం లేదు. అందుకే బహుజన్ సమాజ్ పార్టీ మనందరి కోసం ఏర్పడిన పార్టీ బెహన్ కుమారి మాయావతి నాయకత్వంలో బీసీలకు కులగనన చేపట్టాలని జాతీయస్థాయిలో జరిగిన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గననకు ఆమోదించిందని అది బీఎస్పీ విజయంగా అభివర్ణిం నించారువారు. మహాత్మా జ్యోతిరావు పూలే బి. ఆర్. అంబేద్కర్ మాన్యవర్ కాన్షిరాం గారు కలలు కన్న కోరుకొన్న రాజ్యాధికారం మనంవేసే ఓటుతోనే అదికూడా బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుతోనే సాధ్యం అని అందరిలో చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంపావతి గోవిందు, ఇర్ఫాన్, హిందూపురం ముఖ్య నాయకులు కోల్లకుంట నాగరాజు, నాజీమ్, బాషా, రామాంజనేయులు, పెన్నయ్య, బిఎస్పీ జిల్లా నాయకులు హనుమంతు, రాజేంద్రప్రసాద్, వినయ్ కుమార్, ఎస్ ఆర్ పల్లి శ్రీనివాసులు, ఆదినారాయణ, ఖాదర్ బాషా రాజేంద్రప్రసాద్ నాయకులు దాసరి ఈశ్వరయ్య మౌలాలి, ఖలందరు బాబు, సుబ్బరాయప్ప, గంగప్ప, కొండప్ప, మూర్తి, పెద్ద సంఖ్యల మహిళా కార్యకర్తలు పాల్గొని ఈ బహుజన సంకల్ప సభను గణ విజయం చేశారు.

## వాసవీ అమ్మవారి జయంతి సందర్భంగా
# మజ్జిగ పంపిణీ

**జగ్గయ్యపేట మే07 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా



బుధవారం స్టీల్ కోట్ల సెంటర్ లో మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు స్టీల్ షాపు వద్ద వాసవీ సేవా సమితి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఏపీఎంపీఏ జర్న లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, జిల్లా వాసవీ సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, గౌర వాధ్యక్షుడు పేరూరు నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, వాసవి సేవాసమితి మహిళ విభాగం అధ్యక్షురాలుతో వాసా నాగమణి లతో కలిసి ప్రారంభించారు. మట్టపల్లి శాంత కుమారి జ్ఞాపకార్థం వారి భర్త మోహన్ రావు వితరణతో మజ్జిగ పంపిణీ, హైదరాబాద్ కు చెందిన జానకి రామారావు వితరణతో కూలింగ్ మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వాసవీ సేవా సమితి ప్రతినిధులు చిన్నం సీతారామ ప్రసాద్, చౌట రమేష్, కర్లపాటి కొండ, మోటమర్రి లక్ష్మీ, రాజశేఖర్, జిల్లా ఏపిఎంపిఏ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెటికల శ్రీనివాసరావు, పీఆర్ఓ కరిశే మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, నియోజకవర్గ ఏపీఎంపీఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్ ను ఆత్మీయంగా సత్కరించారు.

## హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్లు
# నిధులు విడుదల

**బాలయ్య బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**


**హిందూపురంమే 07 సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్ల




రూపాయల నిధులు విడు దల చేసినందుకు హిందూ పురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మరియు టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గతంలో 66కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు జరిగినది. ఆ తరువాత ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో పట్టించుకోలేదు. మరల తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పటి 66 కోట్లు, ఇప్పటికీ 92.50 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపిన తరువాత బాలయ్య బాబు అహర్నిశలు కష్టపడి, హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో 92.50 కోట్ల రూపాయలు మంజూరు చూపించిన ఘనత మన బాలయ్య బాబు కే దక్కుతుందని తెలియజేశారు. ప్రభుత్వం నుండి బుధువారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా బాలయ్య బాబుకి పుర ప్రజల తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపినారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్స్ పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

**గోరంట్ల మే 07 సూర్య న్యూస్** పంచాయతీపరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీజగద్గురువు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది ఈ నేపథ్యంలో బుధవారం నాడు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు రెండురోజుల పాటు ఈ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కుమారుడు శ్రీమతి నీలిమ కె అశోక్ కుమార్ ఆచారి మరియు కుటుంబం సభ్యులు తెలిపారు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది వారు పేర్కొన్నారు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు సందర్భంగా స్వామి వారికి కల్యాణ మహోత్సవం గురుపూజ గణపతి పూజ పుణ్యాహవచనం రక్ష బంధనం కలశ స్థాపన నవగ్రహ పూజా హోమం అలంకార అష్టో త్తర పూజలు



మహానివేదన మహా మంగళ హారతి తో పాటు తీర్థప్రసాదాలు భక్తులకు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే చివరిరోజు సాయంత్రం నుంచి స్వామి వారిని సతీసమేతంగా పల్లకీలపైన రథంపై ప్రత్యేక అలంకారణతో ఊరేగింపు ఉత్సవాలను నిర్వహిస్తామని ప్రతి ఏటా వైశాఖ శుద్ధి దశమి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం కాలజ్ఞానం బోధకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. ఆరాధన కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం తమ తల్లిదండ్రులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కాలం నుండి ఆనవాయితీ వస్తున్నట్లు నిర్వాహకులు నీలిమ అశోక్ కుమార్ ఆచారి తెలిపారు. మండల ప్రజలు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి ఆరాధన కల్యాణ మహోత్సవాన్ని తిలకించాలని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు అలాగే భక్తులకు అన్నదానం కార్యక్రమం పెద్దఎత్తున చేపడుతున్నట్లు నిర్వాహకులు అశోక్ కుమార్ ఆచారి తెలిపారు.

## మెరుగైన ఫలితాలు సాధించడం
# హర్షనీయం

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనీయ స్వామి**

**పులివెందుల మే 07 సూర్య న్యూస్:** పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి




చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు పేర్కొన్నారు. బుధవారం అమరావతిలోని తుమ్మలపల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థినైనా ఎ. శ్రీబిందు లతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో అందరూ గర్వించ దగ్గటట్లు ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ, ఎఎస్ డబ్యూ రామాంజనేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మలను మంత్రి, కమీషనర్ అభినందించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**జగ్గయ్యపేట మే07 సూర్య న్యూస్** వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో భార్యాభర్తల మధ్య జరిగిన వివాదంలో భర్త పురుగుల మందు తాగి మృతి చెందిన



సంఘటన బుధవారం చోటు చేసుకుంది, చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన మార్కపూడి సురేష్ కు వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన కళ్యాణి కి వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో కళ్యాణి భీమవరం గ్రామంలో తన తల్లి ఇంటి వద్ద గత నెల రోజులుగా ఉంటున్న భార్యను, తీసుకువెళ్లడానికి మంగళవారం సాయంత్రం భీమవరం గ్రామానికి సురేష్ చేరుకున్నాడు. భార్యాభర్తల ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంతో పురుగు ముందు త్రాగగా, స్థానికులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. వత్సవాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ గుర్తింపు పొందిన....
# యోగా గురువులకు ఎమ్మెల్యే సత్కారం

**జగ్గయ్యపేట మే07 సూర్య న్యూస్** లండన్ కు చెందిన ప్రపంచ రికార్డు యూనియన్ వారిచే గుర్తింపు పొందిన జగ్గయ్యపేట, కొణకంచికి చెందిన ఇద్దరు యోగ టీచర్లను బుధవారం




జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య)ప్రత్యేకంగా సత్కరించారు. ఈ ఇరువురు ఏప్రిల్ 7వ తేదీ అరకులో జరిగిన ప్రపంచ రికార్డు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాల కార్యక్రమంలో జగ్గయ్యపేట వాసులు సిరిపిరెడ్డి లీలావతి, కొణకంచికి చెందిన కన్నేటి అశ్వనిలు పాల్గొన్నారు. పతంజలి శ్రీనివాస్ అద్వర్యంలో 21850 మంది గిరిజన విద్యార్థులతో కలసి వీరు కూడా అరకు వేదికగా అక్కడి ప్రభుత్వ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. లండన్ కు చెందిన వరల్డ్ రికార్డు యూనియన్ ఈ కార్యక్రమాన్ని ప్రపంచ రికార్డు గా గుర్తించింది. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో వీరు ఇద్దరే ఈ ఘనత సాధించడం విశేషం. ఎమ్మెల్యే తాతయ్య వారిని శాలువాతో సత్కరించి అందజేశారు. కార్యక్రమంలో యోగ గురువు కరణం లుగేంద్ర పిళ్ళై పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవం

**పులివెందుల మే 07సూర్య న్యూస్:** మండల పరిధిలోని రెవెన్యూ అధికారుల అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. బుధవారం కడప అధ్యక్షులు సమక్షంలో పులివెందుల డివిజన్



పులివెందుల మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షుడు సి రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు బి . మార్క్, సెక్రెటరీ బాబు , ట్రెజరర్ ఏకాశి ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మెన్ పిచ్చి పాటి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ భార్గవి , ఈసీ మెంబర్ మెన్ షేక్ మొహమ్మద్ రఫీ, సెక్రటరీ ఉమెన్ భవ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పర్వతం అంకన్న, పబ్లిసిటీ సెక్రటరీ కొర్రపాటు ఓబులేసు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. వీరికి రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే స్టేషన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు

## సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి

**నెల్లూరు మే 07 సూర్య న్యూస్ :** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వర్యంలో నేడు మేడే వారోత్సవాల సందర్భంగా ఈ రోజు రైల్వే స్టేషన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే వాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1వ తేదీన జరుపుకునే స్మారక దినం చాలా దేశాలలో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం తో ఏకీభవిస్తాయి కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి వివరించినారు. తదుపరి అక్కడ ఉన్న కార్మికులందరినీ వాళ్ళ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని పని గంటలు పని చేస్తున్నారు మీకు జీతాలు టయానికి ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు అలాగే ఇక్కడ మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేయవలసిందిగా తెలిపినారు. తదుపరి ఎస్ హెచ్ ఆర్ ఏ ఎం అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు పథకం గురించి వివరించారు. ఇందులో చేరిన ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డును ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత వివిధ సంక్షేమ పథకాలు గుర్తింప చేయడం జరుగుతుంది. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధాన సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ అంగవైకల్య







ఉచితంగా కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వం అసంఘటితరంగా కార్మికుల ఉద్దేశించి చేసే పథకాలు విధానాలను ఈ డేటా డేస్ ని ప్రామాణికంగా తీసుకుంటున్నారు 5. వలస కార్మికులు ఎక్కడ ఉన్నారు గుర్తించి వారికి ఉపాధి కల్పించటం ఈ పథకంలో చేరడానికి అర్హులు ఎవరంటే 16 సంవత్సరముల నుండి 59 సంవత్సరాల వయసులోపు వారు ఆదాయపన్ను ఇన్కమ్ టాక్స్ పరిధిలోనికి రానివారు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ సదుపాయం లేనివారు అసంఘటిత రంగ కార్మిక కేటగిరీలలో తప్పనిసరిగా పనిచేస్తూ ఉండాలి అసంఘటిత కార్మికులు ఎవరంటే వ్యవసాయ మరియు అనుబంధ ఉపాధ్యాయుల పనివారు చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు ఉద్యానవనాల పనివారు నర్సరీలు పాడి పరిశ్రమ ఉమ్మడి వ్యవసాయదారులు మత్స్యకారులు భవనా మరియు దాని అనుబంధ రంగాలలో పనిచేసే వారు తాపీ తవ్వకం రాళ్లు కొట్టే పని సెంట్రింగ్ ప్లంబింగ్ పెయింటర్ ఎలక్ట్రీషియన్ వెల్డింగ్ ఇటుక సున్నం బట్టీలు కాంక్రీట్ మిక్సర్లు బావులతో కూడిక తదితరులు అక్కడ ఉన్నవారికి జడ్జి లేబర్ ఆఫీసర్స్ ఏ అనిల్ కుమార్ ఐ వెంకటేశ్వర రావు తో అక్కడికక్కడే ఎస్ హెచ్ ఆర్ ఏ ఎం కార్డులు అక్కడికక్కడే ఇప్పించడం జరిగింది. న్యాయసహాయము

భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాశులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థల నిరపరిచి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అని తెలిపినారు అలాగే మీకు ఏమి అవసరం అయినా మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చుని తెలిపారు. అలాగే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్స్ పి అనిల్ కుమార్ ఐ వెంకటేశ్వర్లు రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ నిర్వహించడం జరంగింది తదుపరి అక్కడ వర్కర్స్ కి బిస్కెట్స్ మజ్జిగ ప్యాకెట్స్ జడ్జి చేతుల మీదగా పంపిణీ చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సహస్ర స్మార్ట్ ఫలితాలు


**జగ్గంపేట మే 07సూర్య న్యూస్** 2025 – 2026 విద్యా సంవత్సరం నుండి శ్రీ కాశీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ సహస్ర విద్యానికేతన్ వారు



తీసుకున్న ప్రతిష్టాత్మకమైన నిర్ణయం "స్మార్ట్" (సహస్ర మెరిట్ అసెస్మెంట్ అండ్ రివ్యూ టెస్ట్)అనే పరీక్ష. ఈ విద్యా సంవత్సరం(2025– 2026 ) నుండి ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నటువంటి ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించి, అందులో మొదటి రెండు ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యం వారు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు అనగా ఆరు సంవత్సరాల పాటు పూర్తి ఉచిత విద్యను అందిస్తారు .ఈ ఆరేళ్లపాటు ఆ విద్యార్థి చదువుకు సంబంధించి వారి యొక్క తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఫీజు కూడా చెల్లించవలసిన అవసరం లేదు. 2025 – 2026 విద్యా సంవత్సరం కి సంబంధించి ఇటీవల ఏప్రిల్ 24వ తేదీన ఈ "స్మార్ట్" పరీక్షను సహస్ర స్కూల్ లో ఎంతో పారదర్శకంగా, విజయవంతం గా నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ ఉచిత విద్యావకాశాన్నీ అందించనుండగా 30 మార్కులను కటాఫ్ గా నిర్ణయించడం జరిగింది.అయితే,ఈ పరీక్షకు హాజరైన వారిలో జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మాగంటి వీరబాబు , లోవలక్ష్మి దంపతుల కుమారుడైన మాగంటి రక్షణ ఆనంద్ ఫస్ట్ ర్యాంక్ ను పొందాడు అనగా ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు ఆరు సంవత్సరాలు పాటు పూర్తి ఉచిత విద్యను పొందడానికి అర్హత సాధించాడు .మిగిలిన విద్యార్థులు కటాఫ్ మార్కులను సాధించలేకపోయినందున వారు ఈ ఉచిత విద్యావకాశానికి అర్హతను సాధించలేకపోయారు. కావున ఈ సంవత్సరం ఎవరు సాధించలేకపోయినా ఆ ఉచిత అడ్మిషన్ ను వచ్చే ఏడాది అనగా 2026–2027విద్యా సంవత్సరంలో ఇవ్వబోయేటటువంటి రెండు ఉచిత అడ్మిషన్ల లకు కలిపి మొత్తం మూడు సీట్లను ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.ఈ పరీక్ష ద్వార ఈ అవకాశాన్ని పొందినటువంటి రక్షణ ఆనంద్ కు మరియు వారి తల్లిదండ్రులకు శ్రీ సహస్ర విద్యానికేతన్ యాజమాన్యం వారు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ సంవత్సరం మాదిరి గానే ఈ "స్మార్ట్" అనే పరీక్షను ప్రతి సంవత్సరం ఇంతే పారదర్శకంగా నిర్వహించి మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించడం వారికి చాలా సంతోషకరమైన విషయమని సహస్ర యాజమాన్యం వారు తెలియజేశారు.

## ఆపదలో ఉన్న జర్నలిస్టుకు...
# ఆర్థిక సహాయం

**హిందూపురంమే 07 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఓ టీవీ ఛానల్ లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు రూ. 10 ఆర్థిక





సహాయాన్ని అందించారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున రూ.10 వేలు మొత్తం రూ. 20 వేలు చెక్కు రూపంలో జర్నలిస్టు గోపాల్ కు పాఠశాలలో అందించారు.ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టులు వారి ఆరోగ్యాన్ని సైతం పక్కనపెట్టి నిత్యం ప్రజా సమస్యల కోసం వార్తలను సేకరించి, వాటిని కథల రూపంలో సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజా చైతన్యాన్ని తీసుకొని వస్తున్నారు. అలాంటి జర్నలిస్టు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తనను చాలా కలిసి వేసింది అన్నారు. వెంటనే పాంచజన్య భారతి శ్రీనివాస్ ట్రస్ట్ తరఫున, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయ మిత్రునికి వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీనివాసులకు హిందూపురం ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు రియాజ్, నందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై
# ఫోరెన్సిక్ శాస్త్ర నిపుణులచే అవగాహన

**రాజమహేంద్రవరం (సిటీ)మే07సూర్య న్యూస్:** ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై ఫోరెన్సిక్ శాస్త్ర నిపుణులచే ఈ అవగాహన కార్యక్రమంలో మంగళగిరి ఫోరెన్సిక్ ల్యాబ్ కు చెందిన



ప్రముఖ ప్రొఫెసర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ల తో జిల్లా పోలీసు అధికారులకు ఒక్కరోజు వర్క్ షాప్ ను జిల్లా అడిషనల్ ఎస్పీల అధ్యక్షతన నిర్వహించినారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీలు మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక యుగంలో నేరస్తులు దర్యాప్తును



తప్పుదోవ పట్టించడానికి కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారని అన్నారు. అటువంటి వారిని సమర్థవంతంగా పట్టుకోవాలంటే, పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దర్యాప్తు పద్ధతులపై లోతైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో హత్యలు, అత్యాచారాలు, అనుమానాస్పద మరణాలు, రోడ్డు ప్రమాదాలు వంటి ముఖ్యమైన కేసుల దర్యాప్తులో భౌతిక ఆధారాల సేకరణ, వాటిని ప్రాసెస్ చేసే విధానం మరియు దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అంశాలపై ఈ వర్క్షాప్లో సమగ్రంగా చర్చించారు. నేర స్థలంలో లభించిన వివిధ రకాల భౌతిక సాక్ష్యాధారాలను ఎలా ప్యాకింగ్ చేయాలి, ఏ వస్తువులను ఏ విధంగా భద్రపరచాలి అనే విషయాలపై అధికారులు నిపుణుల నుండి విలువైన సలహాలు మరియు సూచనలు పొందారు.ఈ వర్క్షాప్లో పాల్గొన్న అధికారులు, దర్యాప్తు సమయంలో వారికి ఎదురయ్యే సందేహాలను నిపుణులతో నివృత్తి చేసుకున్నారు. తద్వారా కేసుల విచారణను మరింత బలమైన ఆధారాలతో మరియు న్యాయమైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అవగాహనను పొందారు.ఈ శిక్షణ కార్యక్రమం పోలీసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజలలో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని మరింతగా పెంచడానికి దోహదపడుతుందని తెలియ చేసినారు.

# శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

**యాడికి మే 07 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



అమ్మవారి గుడిలో అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి శాలలో అమ్మవారికి ప్రత్యేకంగా చేపించిన వజ్రాల చీరను అలంకరించడం జరిగింది. ఉదయం 5 గంట లకే సుప్రభాత సేవ 101శాలతో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ భూదేవి సమేత శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి గుడి వద్దకు ఆర్యవైశ్య మహిళలందరూ కలశాలు తీసుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని అమ్మవారికి పంచామృతాభిషేకము , లలితా సహస్రనామావళి



మొదలైన పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున వచ్చిన ఆర్యవైశ్య లకు తీర్థ ప్రసాదాలు సమర్పించి విందు భోజనం ఏర్పాటు చేసినారు. అలాగే సాయంత్రం 6 గంటలకు కుంకుమార్చన , లలితా సహస్రనామావళి , మణిద్వీప వర్ణన కార్యక్రమాలు నిర్వహిస్తామని అనంతరం రథోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. చిన్నపిల్లలచే నృత్య ప్రదర్శన మహిళలచే పాటకచేరి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆర్యవైశ్య సంఘ పెద్దలు తెలపడం జరిగింది. జై వాసవి మాత జై జై



వాసవి మాత అంటూ చుట్టూ ప్రాంతాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం వారి ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మందికి మెయిన్ బజార్లో ఉన్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి గుడి దగ్గర మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.

# మన్యం వీరుడు కి ఘన నివాళులు

**పార్వతీపురం మన్యం మే 07 సూర్య న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా బుధవారం అల్లూరి సీతారామరాజు



చిత్రపటానికి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, పోలీస్ అధికారులు,సిబ్బంది పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 లో విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారని, అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసి ,బ్రిటీషు వారితో అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు చివరకు చిన్న వయస్సులోనే బ్రిటీషువారి తూటాలకు 1924సంవత్సరం మే 7న నేల కొరిగాడన్నారు. అల్లూరి సీతారామ రాజు నేడు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల మనందరికి ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకోవడం ఎంతో గర్వంగా వున్నదన్నారు. గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు రాంబాబు, శ్రీనివాస రావు, ఆర్ఎస్సైలు మరియు డిపిఓ,ఎస్బీ, డిసిఆర్బి , స్పెషల్ పార్టీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ




**జగ్గయ్యపేట మే07 సూర్య న్యూస్ :** జాతీయ రహదారిపై చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద పోలీసులు బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు.పాకిస్తాన్లో ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి నేపథ్యంలో పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు.జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ లో సర్కిల్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార భద్రత కొరకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం

:మంత్రి పొంగులేటి వెల్లడి

**చర్ల మే 07 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర



రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. బుధవారం చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు ఎస్టీ కోయ తెగకు చెందిన వాసం ముసలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవి చూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి, ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధుల్లేవని, తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యంతో పాటు పాయసం, పులిహోర, సేంద్రీయ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ, ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. మంత్రివర్యులు సంతోషంగా తనివి తీర భోజనం చేసిన తర్వాత కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని, చరిత్రాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు. 80శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పీఏ పీసీ చైర్మన్ రవి కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ శంకర్, తహసీ ల్దార్ శ్రీనివాస్,ఎంపీఓ మస్తాన్అలీ,ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్రెడ్డితో భేటీ అయిన నరసాపురం పార్లమెంటు పరిశీలికులు ముదునూరి

**జగ్గంపేట/ప్రత్తిపాడు మే 07సూర్య న్యూస్:** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డితో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ



కృష్ణంరాజు మర్యాద పూర్వక భేటీ అయ్యారు.పార్లమెంటులో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని,రీజినల్ కో–ఆర్డినేటర్ల సూచనలతో జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం సమన్వయ కర్తలతో సమన్వయం చేసికుంటూ నరసాపురం పార్లమెంట్లో పార్టీని ముందుకు నడిపించాలని అలాగే పార్లమెంటులో ఉన్న ఏడు స్థానాల్లో గెలుపులో మీ పాత్ర చాలా కీలకమైందంటూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి సూచించారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల మీద నిరంతరం పార్లమెంట్ పరిశీలకులుగా,జిల్లా పార్టీ అధ్యక్షులు,అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్తలతో,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిపి ప్రజల పక్షాన పోరాడాలని వైయస్ జగన్మోహన్రెడ్డి సూచించారని తెలిపారు

# ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి 4 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల

**ఇది జిల్లా రైతాంగం చరిత్రలో ఒక నూతన అధ్యాయం**

**సోమశిల జలాశయం నుంచి రెండో పంటకు నీటిని విడుదల చేసిన మంత్రి.... తమ ప్రభుత్వ నిర్ణయాలతో సోమశిల, కండలేరులో 100 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం**

**సమగ్ర సాగునీటి యాజమాన్య వ్యవస్థతో నీటిని వృథా కాకుండా నిల్వ చేశాం...సోమశిల జలాశయం కింద 3.60 లక్షల ఎకరాలకు 40 టిఎంసీలు**

**తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 1.60 లక్షల ఎకరాలకు 16 టిఎంసీలు నీరు విడుదల:మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**నెల్లూరు/సోమశిల మే 07 సూర్య న్యూస్** గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల జలాశయం నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి నాలుగు లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయడం జిల్లా రైతాంగం చరిత్రలో ఒక నూతన అధ్యాయమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఉదయం రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సోమశిల జలాశయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గంగమ్మ తల్లికి చీర సారే... జలహారతి సమర్పించి పెన్నా డెల్టాకు, ఉత్తర కాలువకు మంత్రి నీటిని విడుదల చేశారు. రెండో పంటకు నీటిని విడుదల చేయడం పట్ల రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో రెండో పంటకు సోమశిల జలాశయం కింద 3.60 లక్షల ఎకరాలకు 44 టిఎంసీలు, తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని 1.60 లక్షల ఎకరాలకు 16 టిఎంసీలు నీటిని నేటి నుంచి రైతుల అవసరాల మేరకు విడుదల చేస్తామని చెప్పారు. తాను సుమారుగా 35 సంవత్సరాలుగా ఐ ఏ బి సమావేశాలకు హాజరవుతున్నానని, ఆ సమావేశాల్లో జిల్లాలో రెండో పంటకు 1.60 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు విడుదల చేసేవారని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రెండో పంటకు నీటిని విడుదల చేయడంలో సాగునీటి సలహా మండలి సమావేశాల్లో ప్రాంతాల మధ్య, రైతుల మధ్య, ప్రజా ప్రతినిధుల మధ్య తరచూ గొడవలు జరిగేవని, అందుకు భిన్నంగా ఈ ఏడాది అన్ని ప్రాంతాల రైతాంగానికి పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నామని చెప్పారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదటి పంటకు నీటిని విడుదల చేసిన అనంతరం సమగ్ర సాగు నీటి యాజమాన్య వ్యవస్థ, నీటి నిల్వ సామర్థ్యం, సరఫరాలో క్రమశిక్షణ పాటించడం వలన జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని, దీంతో రెండో



పంటకు సాఫీగా నీటిని విడుదల చేయగలుగుతున్నామని మంత్రి ఆనం చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతాంగం సమన్వయంతో ఇటీవల నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో రెండో పంటకు నీటి విడుదలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సోమశిల లో నిల్వ ఉన్న 52 టీఎంసీలలో తాగునీరు, ఇతర అవసరాలకు 12 టీఎంసీలను నిల్వ ఉంచి మిగిలిన 40 టీఎంసీలను రెండో పంటకు రైతాంగానికి అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వంలో ఈ ఏడాది నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం గర్వకారణంగా ఉందని మంత్రి అన్నారు. సోమశిల జలాశయం ద్వారా పెన్నా డెల్టా రెండు లక్షల ఎకరాలకు 22.219 టీఎంసీలు, కనుపూరు ప్రధాన కాలువ కింద 20వేల ఎకరాలకు 2.223 టిఎంసీలు, కావలి కాలువ 74వేల ఎకరాలకు 8.2222 టీఎంసీలు, నార్త్ ఫీడర్ ఛానల్ 35వేల ఎకరాలకు 3.889 టీఎంసీలు, సౌత్ ఫీడర్ ఛానల్ 35వేల ఎకరాలకు 3.889 టీఎంసీలు మొత్తం 3.64 లక్షల ఎకరాలకు 40.442 టీఎంసీలు సోమశిల జలాశయం ద్వారా, తెలుగు గంగ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని 35,360 ఎకరాలకు, తిరుపతి జిల్లాలోని 1,24,640 ఎకరాలకు 16 టీఎంసీలు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. కండలేరు జలాశయం నుంచి తమిళనాడుకు ఐదు టీఎంసీల వరకు నీటిని అందించామని, ఇంకా వారికి అవసరమైన నీటిని సత్య సాయి గంగా కెనాల్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. సోమశిల జలాశయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సూచనల మేరకు జిల్లాలో రెండో పంటకు నీటిని విడుదల చేస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు మొదలుపెట్టామని,. ఈ పనులు పూర్తయితే మర్రిపాడు, అనంతసాగరం మండలాల రైతాంగానికి సాగునీటి, తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉదయగిరి నియోజకవర్గం రైతాంగానికి నీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. చాలా సంవత్సరాల తర్వాత రెండో పంటకు జిల్లా రైతాంగానికి సరిపడ నీటిని విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సోమశిల, పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు కేశవ్ చౌదరి, రాజగోపాల్, ఆర్డీఓ పావని, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఈలు వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఈఈ మల్లికార్జున, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 08 మే, 2025

## రాజమహేంద్రవరంని
# టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం

**గోదావరి గట్టుని ఆనుకుని నేడు రాజమండ్రి రివర్ ఫ్రంట్ శంఖుస్థాపన**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**కూటమి ప్రభుత్వం చొరవతో రాజమండ్రి గోదావరి గట్టు అభివృద్ధి**









**రాజమహేంద్రవరం( సిటీ)మే07 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుంది. అందులో భాగంగా రాజమహేంద్ర వరంని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీ మేరకు గోదావరి గట్టుని ఆనుకుని నేడు రాజమండ్రి రివర్ ఫ్రంట్ శంఖుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. వీరితో పాటు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి , రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ , ఎమ్మెల్సీ సోము వీర్రాజు , సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు , ది ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకర్రావు ,టిడిపి సీనియర్ నాయకులు గన్ని కృష్ణ , పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ 15 ఏళ్ల రాజమండ్రి ప్రజల కల సాకారం చేస్తూ గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని ముఖ్యంగా గత ప్రభుత్వంలో అభివృద్దికి నోచుకోని టూరిజాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పక్కా ప్రణాళికలతో అభివృద్ధి చేస్తుందన్నారు.ఈ సందర్భంగా రాజమండ్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 9 న నిడదవోలు లో మెగా జాబ్ మేళా

**రాజమహేంద్రవరం /నిడదవోలు మే07సూర్య న్యూస్:** జిల్లాలోని నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన లో భాగంగా మండల,నియోజక వర్గ స్థాయి లో మెగా, మిని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.




బుధవారం కలెక్టరేట్ లో జాబ్ మేళా కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జె సి చిన రాముడు మాట్లాడుతూ, నిడదవోలు నిర్వహణ 09/05/2025 శుక్రవారం "వికాస" వారి అధ్వర్యంలో టూరిజం %ಠ%సినిమాటోగ్రఫీ మినిస్టర్ శ్రీ కందుల దుర్గేష్ సహకారంతో సుమారు 33 ఎం ఎన్ సీ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ అవకాశాన్ని తూర్పుగోదావరి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగ పరుచుకోవాలి అని తెలియ చేశారు. టెక్నికల్ నాన్ టెక్నికల్, ఐటి, ఫార్మా, హెల్త్ కేర్, బ్యాంకింగ్ వంటి వివిధ రకాల విభాగాల్లో సుమారుగా 1242 ఉద్యోగాలు ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులందరూ డిసెంబర్ 9 వ తేదీ శనివారం "ఎస్ వి డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ' నిడదవోలు నందు ఉదయం 9 గంటలకు సర్టిఫికేట్ జెరాక్స్ లతో హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాలకు www.vikasajobs.com లేదా ఫోన్ నంబర్ 7660823903 ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చరావు పాల్గొన్నారు.




## పహల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య
# ఆపరేషన్ సిందూర్

**పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం**

**ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం**

**కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక మంత్రివర్యులు**

**రాజమహేంద్రవరం (సిటీ)మే07సూర్య న్యూస్:** అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదుటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామ న్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలుపునిచ్చారు.భారత్ మాతా కీ జై... జై జవాన్ అని మంత్రి దుర్గేష్ నినదించారు.



# చట్టాలపై కార్మికులు అవగాహన పెంచుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్**

**హిందూపురం మే 07 సూర్య న్యూస్:** కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాలపై కార్మికులు మరింత అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ డి.వెంకటేశ్వర్లు నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆటో నగర్ లో కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా లోక్ అదాలత్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. దేశంలో మూడు వేలకు పైగా చట్టాలు ఉండగా వాటిపై అందరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతం కంటే ప్రస్తుతం పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయన్నారు. గతంలో చట్టం గురించి తెలుసుకోవాలంటే స్టానాలకు వెళ్లాల్సి ఉండేదని, అయితే ప్రస్తుతం న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల వద్దకే వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు జరుగుతోందన్నారు. ఈ మార్పు ఎంతో శుభ పరిణామంగా న్యాయమూర్తి చెప్పారు. కార్మికులు ఆరోగ్యం పై జాగ్రత్త వహించడంతోపాటు కచ్చితంగా భద్రత ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా



ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుతం తక్కువ ప్రీమియంతో అనేక బీమా సంస్థలు పాలసీలు అమలు చేయడం జరుగుతుందని, ఆదాయ వనరులకు అనుగుణంగా బీమా సౌకర్యం పొందితే భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని తెలిపారు. న్యాయవాది రవిచంద్ర మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం పూర్తిగా యాజమాన్యాలపైనే ఉంటుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలకు అనుగుణంగా యాజమాన్యాలు పనిచేసే ప్రాంతాల్లో కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలా కల్పించని పక్షంలో కార్మికులు నేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. అదే విధంగా ఆర్థిక ఆదాయం తక్కువగా ఉన్న వర్గాలకు న్యాయస్థానాలు ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలను మండల న్యాయ సేవ సంస్థ దృష్టికి మండల న్యాయ సేవ సంస్థ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళి, మనోహర్, గురునాథ్, దివ్య, అంజనమ్మ, లోక్ అదాలత్ సిబ్బంది శారద, ఆటోనగర్ యూనియన్ ప్రతినిధులు అంజాద్, హనీఫ్, నూర్, హఫీజ్, సమీవుల్లా, వెంకటేష్, నాసిర్ అహ్మద్, సతీష్, అబ్బుతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలు తగవు

**హత్యకు గురైన చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి**

**రూ.50 లక్షలు,ఓ ఉద్యోగం ఇవ్వాలి**

**ప్రభుత్వాని డిమాండ్ చేసిన మాజీ మంత్రి మూలింటి మారెప్ప**

**ఆలూరు (రూరల్) మ07 సూర్య న్యూస్:** ఇటీవల హత్యకు గురైన దళిత నేత ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ



కల్పించేందుకు పోలీసు పికెట్ ఏర్పాటుచేయాలని మాజీ మంత్రి మూలింటి మారెప్ప డిమాండ్ చేశారు.బుధవారం ఆలూరులో ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ...ఈ విధంగా ఫ్యాక్షన్ హత్యలు జరక్కుండా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.హత్యకు గురైన లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఆర్థిక సాయం, అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. లక్ష్మీనారాయణ హత్యకు కారకులైన వారిని,హత్యకు పాల్పడిన సూత్రధారులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.జరిగిన హత్యతో ఆ కుటుంబం తీవ్ర భయాందోళనలో ఉందని జిల్లా ఎస్పీ విచారించి,ఆ కుటుంబానికి రక్షణగా పికెటింగ్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, రాష్ట్ర హోం మంత్రిని కలిసి విన్నవిస్తున్నట్లు తెలిపారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాల్,తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్యుల ఆర్థిక సహాయం

**పూజారికి 1,25,000 ల నగదును అందజేస్తున్న ఆర్యవైశ్య సభ్యులు**

**రుద్రవరం మే 07 సూర్య న్యూస్** మండల కేంద్రానికి చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన పూజారి విజయ భాస్కర శర్మ ఇంట్లో గత శుక్రవారం రాత్రి ఆకస్మికంగా



అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇంటికి తీవ్ర నష్టం వాటిల్లింది, ఇందుకు స్పందించిన ఆర్యవైశ్య సంఘం మరియు గ్రామ ఆర్యవైశ్యులు బుధవారం ఆయనకు రూ.1,25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విజయ భాస్కర శర్మ కుటుంబం గత కొన్నేళ్లుగా దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆర్యవైశ్యులు ఐకమత్యంగా ముందుకొచ్చి తమ వంతుగా అమ్మవారి జయంతిని పురస్కరించుకొని పూజారి కుటుంబ సభ్యులకు సహాయం అందజేసారు.ఈ సందర్భంగా పూజారి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేసిన
# దాడుల్ని స్వాగతిస్తున్నాము

**బిజెపి మండల అధ్యక్షుడు వడ్డి రాజశేఖర్**

**యాడికి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత్ వైమానిక మిస్సైల్ ద్వారా జరిగిన దాడులను స్వాగతిస్తున్నామని యాడికి బిజెపి అధ్యక్షులు వడ్డి రాజశేఖర్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ ఎగ్జిట్ నెంబర్ నాగ శేఖర్, కృపాకర్ బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆపరేషన్స్ సింధూరతో ఇండియన్ ఆర్మీ గురి చూసి మరీ ఈ ఉగ్రనేతలను మట్టుబెట్టింది. ఉగ్ర రాక్షసులు కుక్క చావు చచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి భరతమాత నుదుటిపై జరిగిన దాడిగా భావించి అందుకే ఆ రక్తాన్ని సింధూరంతో పోల్చుతూ ఈ ఆపరేషన్ సింధూర్ అనే పేరు పెట్టారు. హైందవ మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారు. స్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను భారత్ ప్రజలు హర్షిస్తున్నారు, సింధూర్ అంటే భారత సంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికి ఉన్న ప్రతీక,అది ఆమెకు గౌరవానికి,భద్రతకు భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా భావిస్తారు ఉగ్రవాదులు జరగకుండా మన ఆర్మీ పాకిస్తాన్ సరైన గుణపాఠం చెప్పారు, భారత్ సైనికులకు నా సెల్యూట్ ,పాకిస్తాన్ ఉగ్రభూతాన్ని తరిమికొట్టాల్సిందే,ఈ రోజు భారత ఆడపడుచులకు అన్నలాగా ప్రజలకు పెద్దన్నలాగా వ్యవహరిస్తున్న మన ప్రధాన నరేంద్ర మోడీ కి భారత్ ఆర్మీకి అండగా నిలిచి మద్దతు తెలిపే విధంగా మనమందరం సహకరించాలని కోరుతున్నామని వివరించారు.



## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన సిఎంఓ

**కిరణ్ రాజ్ కుమార్**


**మణుగూరు మే 07 సూర్య న్యూస్:** సింగరేణి కాలరీస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తమఅధికార పర్యటనలో భాగంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది మొదటి సారి మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గంరామచందర్, డివై. సీఎంఓ. మేరీ కుమారితో కలిసి బుధవారం పివి కాలనీలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ను సందర్శించారు. రూ. 16.75 లక్షల వ్యయంతో డివై. సిఎంఓ. రూమ్, డ్యూటీ డాక్టర్, ఆఫీస్ రూమ్ ను ఎక్స్ టెన్షన్ చేయబడిన రూమ్స్ ను ప్రారంభించారు. అనంతరం కిరణ్ రాజ్ కుమార్ ఏరియా హాస్పిటల్ లోని అన్నీ వార్డులను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. వారికి అవసరమైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్, ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డాక్టర్ శేషగిరి రావు, గుర్తింపు సంఘం నాయకులు రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి కృష్ణం రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, డిజిఎం (ఈఅండ్ఎం) ఎన్. మధుసూదన్, ఎస్ఈ విజయ్ పాల్, ఇతర వైద్యసిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

**:పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టికరణ**

**చర్ల మే 07సూర్య న్యూస్:** పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘోటించారు. పూరి గుడిసెల్లో ఉంటూ పేద వారు కలలు కంటున్న సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తన భుజాన వేసుకుందని అభివర్ణించారు. బుధవారం చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, లక్ష్మీ కాలనీలో కోటి 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రంథాలయం, తేగడ గ్రామంలో పుల్లని సుధాకర్ సరోజిని దంపతుల ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 నెలల్లో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే ఇతర రాష్ట్రాల్లో అయితే ఇల్లు కట్టుకోవడానికి ఆ ప్రభుత్వాలు కేవలం లక్ష రూపాయలు ఇచ్చి ప్రజా సంక్షేమాన్ని





పట్టించుకోకుండా గాలికొదిలేశారని తెలిపారు. దాంతో అక్కడి ప్రజలు సొంతింటి కలను నోచుకోలేక పోతున్నారని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత పేదోడి కల నెరవేర్చేందుకు ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద గ్రామీణ ప్రజలు వారి సమస్యలను తెలుసుకోవడానికి తప్పకుండా గ్రామ పంచాయతీకి వస్తూ ఉంటారని, గ్రామంలోని సమస్యలు పరిష్కరించే దిశగా అవకాశం కల్పించడానికి గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, అలాగే మండలం, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయం నిర్మాణం చేపట్టి ప్రారంభించారన్నారు. సంబంధిత గ్రంథాలయ నిర్వాహకులు ముఖ్యంగా కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన పుస్తకాలు, డీఎస్సీ, నీట్ జేఈఈ విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలతో పాటు విశాలంగా కూర్చొని చదవడానికి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పీఏస్సీఏస్ చైర్మన్ రవి కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీఓ బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ శంకర్, డీఆర్డీఓ విద్యా చందన, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ మస్తాన్ అలీ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.